సంపుటం 18 సంచిక 251 రిజిష్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 11-10-1960 మంగళవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

18 న పార్లమెంటరీ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 10: కాంగ్రెసు కేంద్రపార్లమెంటరీ బోర్డు అక్టోబర్ 18 న యిక్కడ సమావేశమై రాజీనామా యిస్తానని పట్టుబడుతున్న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ కోర్కెవలన ఏర్పడిన క్లిష్టపరిస్థితిని చర్చిస్తుంది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో భిన్నవాదుల నాయకుడు శ్రీ సి బి. గుప్త ఎన్నుకోబడటం పాఠకులకు విదితమే రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తృతం చేయాలంటూ జెట్టి మంత్రివర్గంపై భిన్నవాదులుచేసిన ఆరోపణలదృష్ట్యా మైసూరు వ్యవహారాలు, మిశ్రమ ప్రభుత్వం విషయమై ఒరిస్సా కాంగ్రెసులోగల విభేదాల్నికూడ పార్లమెంటరీబోర్డు పరిశీలించవచ్చునని అనుకొంటున్నారు.

సంఘ సంక్షేమానికి ప్రత్యేక స్థాయీసంఘం

ఏలూరు, అక్టో 10: కలెక్టర్ కార్యాలయంలో ఉంటుండే సంఘ సంక్షేమ విభాగాన్ని జిల్లా పరిషత్తులో విలీనంచేసిన దృష్ట్యా సాంఘిక సంక్షేమానికి ఒక ప్రత్యేక స్థాయీసంఘాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు ఒక తీర్మానం చేసింది. శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు. ప్లానింగ్ స్థాయీసంఘానికి శ్రీసి. హెచ్. సుబ్బారావును పరిషత్తు ఎన్నుకొన్నది. సమావేశాలకు నాలుగుసార్లు వరసగా హాజరు కాకుండా సభ్యత్వాన్ని కోల్పోయిన సి. సూర్యారావు, మూర్తిరాజు ఇవ్వాదీ లక్ష్మయ్యగార్లకు పరిషత్ తిరిగి సభ్యత్వాన్ని కలిగించినది.

101266

నెహ్రూ - అడీనాయర్ చర్చలతో సంపూర్ణ ఏకీభావం

ప్రణాళికలూ, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ విజ్ఞప్తి

బొంబాయి, అక్టో 10

తృతీయ పంచవర్ష ప్రణాళికకేకాక ఇకముందు అమలు జరిగే ప్రణాళికలకు కూడా వనరులను సమీకరించడంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి ప్రముఖపాత్ర వుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి యీవాళ యిక్కడ పత్రికాసంగిస్తూ చెప్పారు.

విదేశ పర్యటన ముగించుకొని ఈ ఉదయం యిక్కడకు వచ్చీ రాగానే ఆయన జాతీయ పొదుపు ఉద్యమం కేంద్ర సలహా సంఘం రెండవరోజు సమావేశంలో ప్రసంగిస్తూ కొద్దినెలల కాలంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తవుతుందనీ, వచ్చే ఏప్రిల్ నుండి తృతీయ ప్రణాళికను అమలు జరుపుతారనీ, యింతవరకూ ప్రతి ప్రణాళికలోనూ మొత్తంపెట్టుబడి క్రమంగా పెరుగుతూ వచ్చిందని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు. అందువల్ల విదేశాలనుంచి వచ్చేసహాయాన్ని స్వదేశంలో ఇరవులను సమీకరించేందుకు కృషి జరగవలసివుంది. విదేశాల నుంచి లభ్యమయ్యే ఇరవుల మొత్తం మన ఎగుమతులపైన, దిగుమతులపైన మనకు సహాయంచేస్తున్న మిత్రదేశాల సానుభూతిపైన ఆధారపడి వుంది. స్వదేశంలో ఇరవుల సమీకరణ మనపైనే ఆధారపడివుంది. మన ప్రజల సహకారం పూర్తిగా లభిస్తేనే దేశములో ఇరవులను వీలైనంత ఎక్కువగా సమీకరించుకోగలం. పన్నులంలేని నిర్బంధంగా పొదుపు చేయడం. ప్రభుత్వానికి అప్పులివ్వడం, సొమ్ము ఆదాచేసి పొదుపు పత్రాలు కొనడం- యివి ప్రజలు తమంతతాముగా పొదుపు చేయడం అన్న మాట. వ్యక్తుల వద్దనుంచి పొదుపు ఉద్యమం ద్వారా లభించే సొమ్ముకే ఎక్కువ ప్రాముఖ్యం వుంది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి గొప్పప్రాముఖ్యంఉందనీ, యీ ఉద్యమం ప్రజలలోఉత్సాహాన్ని రేకెత్తించి జాతీయాభివృద్ధి కృషికి వారి సహకారం లభించడానికి దోహదం చేస్తుందని శ్రీ మురార్జీదేశాయ్ అన్నారు. అభివృద్ధికార్యక్రమాల ఫలితాలు ప్రజలకే అందుతున్నాయన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలనీ, ఇందుకుగాను చిన్నమొత్తాల పొదుపు ఉద్యమం దేశమంతా వ్యాపించాలనీ శ్రీ దేశాయ్ ఉద్బోధించారు. ఈఉద్యమంలోమదుపుపెట్టే సొమ్ముపై రాబడిపన్ను మినహాయింపు వుంది కాబట్టి నగర ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువశ్రద్ధ చూపాలి.

శ్రీ మురార్జీ దేశాయి బహుమతి బాండ్లను గురించి కూడా ప్రస్తావించారు. ప్రజలఅభ్యర్థనపై వీటినిప్రవేశపెట్టడమయిందని ఆయన అన్నారు. బహుమతి పొందిన పత్రాలనంబర్లుప్రకటించడానికి తగినపర్యాట్లు జరగలేదని అంటున్నారనీ యీ ఇబ్బందినీ ఇతర యిబ్బందులను ఎదుర్కొనేందుకు తీసుకోదగు చర్యలను పరిశీలించవలసి ఉందని ఆయన సలహా సంఘాన్ని కోరారు. స్కూలు పరీక్షలు, విశ్వవిద్యాలయాల పరీక్షలఫలితాలనుప్రకటించినట్లుగానే బహుమతి పొందిన పత్రాల నెంబర్లనుకూడా వార్తాపత్రికలుప్రచురించవచ్చునని ఆయనసూచించారు.

వ్యవస్థకు సంబంధించిన వ్యవహారాలనుగురించి ప్రస్తావిస్తూ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమశాఖ ఉపమంత్రిని కేంద్ర సలహా సంఘం అధ్యక్షులుగా నియమించారనీ, యిందువల్ల యీ సంఘం కృషి సాఫీగాజరిగిపోవడానికి అవకాశం వుందనీ యీ సంఘము సిఫార్సులను ఉపమంత్రే అమలుజరుపవలసి వుంది కాబట్టి యీ సంఘం కార్యకలాపాలకుప్రాముఖ్యం వుందనీ యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు జరుప వీలయి సిఫార్సులనే చేయవలసిందని ఆయన యీ సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

భటిండా కాల్పులలో మరొక ఖైదీ మృతి

భటిండా, అక్టో 10

భటిండా జైలులో నిన్న తిరుగుబాటు జరిసిన అకాలీ ఖైదీలపై పోలీసులు కాల్పులు జరపగా గాయపడిన వారిలో మరొక ఖయిదీ యీవేళ ఆసుపత్రిలో మరణించాడు.

అనధికారవర్గాల ద్వారా నిన్నటి కాల్పులలో ఆరుగురు మరణించారనీ 50 మంది గాయపడినారనీ తెలిసిందిగాని పోలీసువర్గాలవారు నేటి మృతునితో పాటు చనిపోయిన వారిసంఖ్య 8 అనీ, 11 మంది గాయపడినారనీ ప్రకటించారు.

జైలులో 1800 మంది అకాలీఖయిదీలు ఉన్నారు. వీరిలో 400 మంది జైలు గదుల కప్పుల పైకి ఎక్కారు. మిగిలినవారు క్రిందనే ఉన్నారు నలుగురు వార్డర్లను చేజిక్కించుకొని ఈ ఖయిదీలు వారిని చంపే యత్నంలో ఉండగా పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందట.

ఈవేళ భటిండాలోని సిక్కుదుకాణాలు చాలా మూసివేయబడినాయి. పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతూ ఉన్నారు.

మద్రాసు సభాహక్కుల తీర్మానం వివాదం

రిట్ ఆఫ్ మాండమస్‌ను కోరుతూ దాఖలైన దరఖాస్తు త్రోసివేత

మద్రాసు, అక్టో 10

మద్రాసు శాసన సభలో రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుపై సెప్టెంబరు 5 న తేలడిన ఒక సభాహక్కుల తీర్మానాన్ని స్పీకర్ చర్చకు పెట్టడాన్ని నిషేధిస్తూ రిట్ఆఫ్‌మాండమస్ జారీ చేయాలని పెట్టుకోబడిన దరఖాస్తును మద్రాసు హైకోర్టు ఫుల్ బెంచి నేడు త్రోసివేసింది.

గవర్నర్ మద్రాసుఅసెంబ్లీని సెప్టెంబరు 29నుండి వాయిదా వేసినందున ఎస్, లాజర్ తేదలిచిన ప్రతిపాదన మురిగి పోయినట్లే నని జడ్జీలు అభిప్రాయపడ్డారు.

మధ్యప్రదేశ్‌కు 4 కొత్త ట్రాన్స్‌మిటరు

వచ్చే మే నెలలోగా యేర్పాటగునని డా॥ కేస్కరు

భూపాల్, అక్టో 10

రాష్ట్రం మొత్తానికి రేడియో ప్రసారం సక్రమంగాజరుగుటకువీలుగా వచ్చే మే నెలవరకు మధ్యప్రదేశ్‌లో 4 కొత్తట్రాన్స్‌మీటర్లు నెలకొల్పబడునని నిన్న ఇచట కేంద్ర సమాచార, ప్రసార మంత్రిడా॥బి వి. కేస్కర్ ప్రకటించారు.

రు.8 లక్షల వ్యయంతోనిర్మింపబడిన భూపాల్ ఆలిఇండియా రేడియో నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ఆయన పైవిధంగా తెలిపారు. ఈ సమావేశానికి మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీపాచ్.వి పటాస్కర్ అధ్యక్షత వహించగా ముఖ్యమంత్రి డా॥ కె.ఎన్.కట్జూ ప్రారంభోత్సవం చేశారు. 3 ఏర్ కండిషన్ స్టూడియోలుగల ఈనూతనభవనంలో అన్ని ఆధునిక పరికరాలు అమర్చబడినవి.

ప్రతిపాదింప బడిన ఈ ట్రాన్స్‌మిటర్లు జబల్పూర్, రాయపూర్, గ్వాలియర్, భూపాల్‌లలో యేర్పాటు చేయబడునని డా॥కేస్కర్ తెలుపుతూ భూపాల్‌లో 50కిలోవాట్లశక్తిగలదాన్ని రాయపూరులో20కిలోవాట్లదాన్ని గ్వాలియరు భూపాల్లలోఐదేసికిలోవాట్లవాటిని నెలకొల్పె దరన్నారు.

అభివృద్ధి బ్లాకులలో కార్యక్రమ సమీక్ష

వ్యవస్థ కార్య కలాపాలు విస్తరింప బడుతాయని కేంద్ర ప్లానింగ్‌మంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, అక్టో 10

ఇదివరకుకన్న యీసంవత్సరం ప్లానింగ్‌కమిషన్‌వారి కార్యక్రమం సమీక్షా వ్యవస్థ యింకా విస్తృతరంగంలో పనిచేస్తుందన్నారు ప్రణాళికా వ్యవహార మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఈసమీక్ష బాగా తృప్తికరంగా వుండాలని నిర్దుష్టంగా వుండాలని అలాఅయితేనే సమాజాభివృద్ధి బ్లాకులలో యథార్థ పరిస్థితులు అవగాహన కాగలవని అన్నారు.

ఈసమీక్షా వ్యవస్థకు సంబంధించిన అయిదురోజుల గోష్ఠిని యీవేళ ప్రారంభిస్తూ ఆయనింకా యిలా అన్నారు:-

"ఈ పని చాలాముఖ్యమైనది. ఎందువల్లనంటే గ్రామీణాభివృద్ధి విలువ కట్టడం దేశానికి చాలా ప్రధానమైన విషయం. వ్యవసాయమేకాక గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలవంటివి అభివృద్ధి అవుతున్నకొద్దీ గ్రామీణరంగంయొక్క ప్రాధాన్యం హెచ్చుతుంది. మన పల్లెపట్టులలోకి కొత్తభావాలు చొచ్చుకువస్తున్నాయి విప్లవాత్మకమైన నూతనోద్యమాలు వ్యాపిస్తున్నాయి. అందువల్లనే కార్యక్రమంయొక్క కేవల ఫలితాలు మాత్రమేగాక గ్రామసీమలో జరుగుతున్న ఆర్థికమైన, సాంఘికమైన మార్పును గురించి కూడా దేశానికి తెలియాల్సివుంది. ఈపని చేయాల్సింది యీకార్యక్రమ సమీక్షా వ్యవస్థ. ఫలితాలు గనుక సమానంగా, కావాల్సిన ఫాయాలో లేకపోతే, ఇందుకు కారణాలుకూడా గ్రహించాలి.

కార్యక్రమ సమీక్ష వ్యవస్థ సాగిస్తూన్న కృషి వీటిని సరిదిద్దడానికీ, అభివృద్ధికృషి నిర్వహణలో కొత్త ఆదేశాలివ్వడానికి తోడ్పడుతుంది. వ్యవసాయ రంగంలోనూ, తదితర రంగాలలోనూ ఏయేమేలిరకం పద్ధతులను అనుసరించారు? అని ఎంతవరకు తగ్గినవి? అన్న విషయాలను యీ వ్యవస్థ పరిశీలించాలి.

కార్యక్రమాలను రూపొందించడంలోనూ, అమలుజరపడంలోనూ యీ వ్యవస్థ చేసే నిర్ణయాలకు ప్రాముఖ్యం ఉంది కాబట్టి వీలయినంత వరకూ ఈ సమీక్షక యంత్రాంగాన్ని పటిష్ఠము చేసి స్వతంత్రముగానూ, సమర్థవంతంగానూ అది పనిచేసేటట్లు చూడడం అవసరమని శ్రీ నందా ఉద్ఘాటించారు.

దేశంలో వివిధప్రాంతాలలో బ్లాకులలోనూ, జిల్లాలలోనూ పని చేస్తున్న కార్యక్రమ సమీక్షకోద్యోగులు యీ గోష్ఠికి హాజరుఅవుతున్నారు. యీ గోష్ఠిలో గత సంవత్సరంలో సాగించిన సాంకేతిక కృషి సమీక్షించబడినది. వచ్చే సంవత్సరానికి యేర్పాట్లు చర్చించబడినాయి.

శ్రీ ఎస్-కె- డే ప్రసంగం

సమాజాభివృద్ధి బ్లాకులలో పరిస్థితులకు కార్యక్రమ సమీక్షక వ్యవస్థనిర్ణయాలు ఎంతవరకు అన్వయింప చేయవచ్చునో పరిశీలించే బాధ్యత కార్యక్రమ సమీక్షకోద్యోగులదే అని ఈ గోష్ఠిలోప్రసంగిస్తూ కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖామంత్రి శ్రీ ఎస్.కె. డే అన్నారు.

కేంద్ర, రాష్ట్ర సంస్థల సహకారం పొందాలి. వీరు సేకరించే వివరాలు, సమర్పించే నివేదికలు, పరిపాలనా నిర్వహణకు తోడ్పడాలి. సమాజాభివృద్ధి కార్యక్రమ నిర్వహణకు వీరు ఈ విధంగా సాయపడగలగాలి.

ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ,ఎవరికి గాని జేసలబుగా వుండని రీతిగా యీ సమీక్ష సాగాలన్నారు. ఈ సమీక్షా వ్యవస్థ కర్తవ్యం సిఫార్సులు చెయ్యడము కాదు. విత్తనాల పంపకం, బహువిధాలుగా సాగుబడి చేయడం ఇవి చాలాముఖ్యమైనవి గనుక సమీక్షా వ్యవస్థ వీటి విలువకట్టాలని నిర్ణయించడంజరిగింది. జంకూకొంకూలేకుండా యీ సమీక్ష జరగాలంటూ శ్రీ శ్రీమన్నారాయణే యథార్థం దీనిద్వారా స్పష్టముగా బయటపడాలన్నారు.

అస్సాం మంత్రుల రాజీనామా ఆమోదం

షిల్లాంగ్, అక్టో 10

అస్సాం గిరిజన వ్యవహారాల మంత్రి సాంగ్మా, పార్లమెంటరీ కార్యదర్శి లల్మవియా, ఛీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి తాంగ్లురా యిచ్చిన రాజీనామాలు ఆమోదించబడినట్లు గజిట్‌లో ప్రకటించబడింది. వారు అధికారభాషా బిల్లుకు వ్యతిరేకులు, నేటి శాసనసభా సమావేశములో వారు తుగ్గురూ ప్రతిపక్ష బెంచీలలో కూర్చున్నారు.

బిల్లు ప్రతిపాదనకు నిరసనగా వాకౌటు

అస్సాం అధికారభాషా బిల్లును ముఖ్యమంత్రి చాలిహా ప్రతిపాదించడానికి సభ అనుమతిని కోరేప్రతిపాదనను స్పీకర్ శ్రీ ఎం. ఎం. చౌదరి ఓటుకు పెడుతుండగా కొండజిల్లాలకు చెందిన 15గురు సభ్యులలో ఏడుగురు మాజీమంత్రిసాంగ్మా నాయకత్వంలో వాకౌట్ జరిపారు. పి.ఎస్.పి. ఏకైక సభ్యుడువిశ్వనాథ్ ఉపాధ్యాయకూడ వాకౌట్‌లో పాల్గొన్నారుఐదుగురు కొండప్రాంత సభ్యులు సభకు రాలేదు.

పొదుపు ఉద్యమం జయప్రదంకావాలి

అందుకు స్త్రీలు సహకరించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీంసేన్‌సచార్ విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టో 10

గత స్వాతంత్ర్య దినోత్సవం నాడు తాను ప్రారంభించిన పొదుపు ఉద్యమ వ్యాప్తికి రాష్ట్రంలోని మహిళలు సహాయం చేయాలని గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ నేడు విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలి అధ్వర్యంలో ఆంధ్రయువతీ మండలి హాలులో ఏర్పాటుచేయబడిన స్త్రీలసమావేశంలో భారతప్రభుత్వం చేపట్టినఅభివృద్ధికార్యక్రమంపై ప్రసంగిస్తూ దేశంలో ఎవరూ తిండిలేకుండా మాడకుండా చూడటమే ముఖ్యమైన బాధ్యతఅని గవర్నర్ అన్నారు. కొందరు ప్రజలకు తినడానికి ఎక్కువ ఆహారం ఉండగా, కొందరికి రోజు కొకపూట తిండిలేకుండాఉందన్నారు. ఈపరిస్థితిలో కుటుంబాధినేత తనకర్తవ్యాల్ని ఎలానిర్వహిస్తాడు? అందుకే మీసహాయాన్ని అర్థిస్తున్నానని గవర్నర్ అన్నారు,

ఆయాప్రాంతాలలో తిరిగిదుబారా ఖర్చులను తగ్గించుకొనుడని స్త్రీలకు చెప్పడానికి వలంటీరీదళాలుగా మహిళలు ఏర్పడాలన్నారు. తమప్రాంతాల్ని ఒక కుటుంబంగా పరిగణించి ఎవరూ తిండి, బట్టలేక బాధపడకుండా చూడాలన్నారు.

శ్రీమతి లలితాసచార్ వరకట్నం వలన నష్టాల్ని వివరించి, వరకట్నం యివ్వరాదు, తీసుకోరాదని స్త్రీలు నిశ్చయించుకోవాలన్నారు. ఈ విధానము వలన కుటుంబాలు, అనేకమంది బాలికల జీవితాలు నాశనమైనవని అన్నారు.

శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గవర్నర్ దంపతులప్రసంగాల్ని తర్జుమా చేశారు.

అంతకుముందు రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి ఎ. శ్యామలాదేవి గవర్నర్ దంపతులకు స్వాగతం చెబుతూ వరకట్న విధానంవలన స్త్రీలు పురుషుల కన్న తక్కువనేభావం కలుగుతున్న దనీ, దాన్నిరద్దు చేస్తే గాని రాజ్యాంగము యిచ్చిన సమాన హక్కులు లభ్యంకావనీ అన్నారు.

శ్రీమతి రాణి సరళాదేవి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి నరోత్తమరెడ్డి వందనసమర్పణం గానించారు. (పి.టి.ఐ)

ఉభయ నాయకులచే వివిధ సమస్యలపై చర్చ

మిడతల ప్రమాదం

జగ్గంపేటలో దండు స్థిరపడిన వైనం

హైద్రాబాద్, అక్టో 10

ఆంధ్రప్రదేశ్‌లో నేడు కొత్తగా మిడతలదండ్లేవీ ప్రవేశింపలేదని అధికారికంగా ప్రకటించబడింది. కొవ్వూరు, కేంద్రడెల్టావెపు పురోగమించిన మిడతలు జగ్గంపేటవద్ద మొక్కలపైకి దిగినవని తెలుస్తున్నది.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ యితర సిబ్బందితో జగ్గంపేట (పెద్దాపురం తాలూకా) లో మిడతలతో సమరంలో నిమగ్నులైఉన్నారు

మిడతలు ఉత్తర దిశగా కదులుతున్నందున విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు ప్రమాదం రావచ్చునని జిల్లా కలక్టర్లు, జిల్లా వ్యవసాయశాఖాధికార్లకు హెచ్చరిక చేయబడింది.

ఆదిలాబాద్‌లో మిడతలు ప్రవేశించలేదని అక్కడినుండి వచ్చినవార్త తెలుపుతున్నది. కొత్తగా మిడతలు రాకుండా సరిహద్దుజిల్లాలన్నిటా అధికారులు అప్రమత్తులై ఉన్నారు. (పి.టి ఐ)

హృషికేశ్‌లో రాష్ట్రపతి ప్రసాద్

హృషికేశ్, అక్టో 10

బదరీనాథ్‌నుండి నేడిక్కడికి తిరిగి వచ్చిన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు గొప్పస్వాగత మివ్వబడినది.

రాష్ట్రపతి రేపు ఉదయం హరిద్వార్ వెళ్లి, అక్కడ రెండు రోజులుండి ఢిల్లీకి బయలుదేరుతారు.

సమస్యలపై చర్చ

కైరోలో ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలు: నేడే ఇండియాకు నెహ్రూ తిరిగి రాక

కైరో, అక్టోబర్ 10

న్యూయార్కులో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొని స్వదేశానికి తిరిగివస్తూ భారత ప్రధానినెహ్రూ నేటిరాత్రి కైరోచేరి ఐక్యఅరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అంతకు ముందాయన బాన్‌లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినాయర్‌తో చర్చలు జరిపారు.

కైరో విమానాశ్రయంలో అధ్యక్షుడు నాసర్ స్వాగత మిచ్చారు. నాసర్‌తో రెండుగంటల పాటు తటస్థ రాజ్యాల శాంతి కృషిపై చర్చలుజరిపి శ్రీ నెహ్రూ విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

ఐసెన్‌హోవర్ నిరాయుధీకరణ ప్రతిపాదనలు

న్యూయార్కు, అక్టో 10: ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ టెలివిజన్ గోష్ఠిలో ఐసెన్‌హోవర్ నిరాయుధీకరణ ప్రతిపాదనలు అంత ప్రయోజనకరమయినవి కావన్నారు.

దక్షిణాఫ్రికా రిఫరెండం ప్రభావం చాల ఉంటుంది

లండన్, అక్టో 10: న్యూయార్కునుండి స్వదేశానికి వెడుతూ లండన్ విమానాశ్రయంలో ఆగిన శ్రీ నెహ్రూ గతవారం దక్షిణాఫ్రికాలో జరిగిన రిఫరెండం ఫలితాలు కామన్వెల్త్‌పై తీవ్రంగా పడుతాయన్నారు. బహుశా వచ్చే కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశంలో యీఅంశం చర్చకురావచ్చునన్నారు.

వర్ణవివక్షణ విషయమై కామన్వెల్తు వైఖరి ఏమిటో నిర్ణయించి వేయవలసిన సమయంవచ్చిందన్నారు ఐదురాజ్యాలతీర్మానం ఉపసంహరణ, జర్మనీ ప్రధానితో జరపబోయే చర్చలు మున్నగు అనేకాంశాలపై విలేఖరుల ప్రశ్నలకు శ్రీ నెహ్రూ జవాబులిచ్చారు.

బాన్‌లో అడినాయర్‌తో గంటసేపు చర్చలు

బాన్, అక్టో 10: దారిలో బాన్‌లోఆగి విమానాశ్రయంలో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డా॥ అడినాయర్‌తో గంటసేపు శ్రీ నెహ్రూ చర్చలు జరిపారు.

శ్రీ నెహ్రూకు స్వాగతమిచ్చి చర్చలు జరిపిన డా॥ అడినాయర్ తన సూచనపైనే యీ చర్చలు జరిగినవనీ, అవి చాల ఉపయోగకరమైనవనీ అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ శాంతి పరిపోషణే చర్చలలో ప్రధానాంశమన్నారు.

డా॥ అడినాయర్ విమానాశ్రయంలో నెహ్రూకు స్వాగతమిస్తూ 1957లో తాము సమావేశమైనామనీ ఆతరువాత ప్రపంచంలో చాలామార్పులు వచ్చినవని అన్నారు.

శాంతికాముక దేశాల నాయకులు సమావేశ మవుతుండాలనీ, అదిచాల మంచిదనీ అడినాయర్ అన్నారు.

శ్రీ నెహ్రూ అడినాయర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ శాంతి, నిరాయుధీకరణ సాధనకు అది దోహదం చేయగలదన్నారు.

అనేక వేల మంది విమానాశ్రయములో నెహ్రూ రాకపట్ల హర్షధ్వానాలు చేశారు. ఉభయ నాయకులూ విమానాశ్రయ భవనంలోనిఒకగదిలో ప్రవేశించి చర్చలు జరిపారు. పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డా॥ హీన్‌రిచ్ బ్రెంటానా వారివెంటఉన్నారు.

నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో శాంతిని భగ్నంచేసే ఏ పనీ జరగరాదన్నారు. డా॥ అడినాయర్ అందుకొని ప్రస్తుత ఉద్రిక్తతను ఎక్కువ చేసేది ఏదీ జరగరాదన్నారు. ఈ విషయమై కొన్ని అంశాల్ని అడినాయర్‌తో చర్చించినందుకు సంతోషిస్తున్నానని నెహ్రూ అన్నారు.

"ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ, నిరాయుధీకరణ తూర్పు పశ్చిమ దేశాల సంబంధాలు, శాంతి పరిపోషణపై ఉభయనాయకులూ చర్చించారనీ, యీ అంశాలపై వారిలో పరిపూర్ణమయిన అంగీకారం కుదిరిందనీ పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు.

నెహ్రూతో చర్చల అనంతరమే నాయకుల తిరిగిరాక

రేపే శ్రీ సంజీవయ్య అల్లూరిగార్లరాక: బ్రహ్మానందరెడ్డి నేడే వస్తారట

న్యూఢిల్లీ, అక్టో 10

రాజీ చర్చలకై ప్రస్తుతం భారత రాజధానిలో ఉన్న ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, రాష్ట్రకాంగ్రెసులోని ఇతర నాయకులు ఒకటి రెండు రోజులలో హైద్రాబాదుకు బయలుదేరుతున్నారు. వారు బయలుదేరేముందు ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్‌లను కలుసుకొంటారు.

శ్రీ ధేబర్ ప్రారంభించిన రాజీ చర్చలలో ఐక్యఫ్రంట్ తరపునపాల్గొన్నఆర్థికమంత్రిశ్రీకాసుబ్రహ్మానందరెడ్డి రేపు హైద్రాబాద్‌కు బయలు దేరుతున్నారు. ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఎల్లుండి బయలుదేరవచ్చునను కొంటున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలపట్ల హర్షాన్ని ప్రకటించారు. హైద్రాబాద్‌లోనే అంతిమ నిర్ణయం గైకొనబడుతుందని భావించబడుతున్నది. (పి.టి ఐ)

11గురు భర్తలున్న స్త్రీ

న్యూయార్క్, అక్టో 10

11 సార్లు వివాహం చేసుకొన్నట్లు చెప్పబడుతున్న 32 సంవత్సరాల వయస్సుగల వర్జినియా అనే స్త్రీని నిన్నాగోపోలీసులు అరెస్టు చేశారు.

ఆమెకు అశమం మరో నాల్గు పేర్లున్నవట. ముందు ఎనిమిది సార్లు పెండ్లి చేసుకొన్నా ఆమె మూడు నెలలలో ముగ్గురు నావికులతో మళ్ళీ వివాహం చేసుకొందట. ఫలితంగా నౌకాదళంనుండి "భార్య అలవెన్సుగా" నెలకు 147 పౌండ్లను పొందుతున్నది. ఒకే సమయంలో అనేకమంది భర్తల నుండి అధిక మొత్తం ప్రభుత్వ అలవెన్సులుగా పొందుతున్న నేరంపైనే ఆమె అరెస్టు చేయబడింది.

వీధిరోమియోలకు జరిమానా

హైద్రాబాదు, అక్టో 10

నారాయణగూడ బాలికోన్నత పాఠశాలవద్ద ఒక బాలికను వేధించిన నేరంపై రఘునాథ్ (20) ఎం. శ్రీనివాసరావు (18) అనే యిద్దరు వీధిరోమియోలకు అరవనగర మేజిస్ట్రేటు శ్రీమతి మంగళాంబ చెరో రు. 5 జరిమానా విధించినది.

సమితి నియమావళిలో మార్పు

అవసరమని భారతప్రధాని నెహ్రూ అభిప్రాయం

న్యూయార్క్, అక్టో 10

సంయుక్త రాజ్యసమితి నియమావళిలో మార్పుల ఆవశ్యకత గలదని సమితి జనరల్ అసెంబ్లీలో ఆసియా ఆఫ్రికా రాజ్యాల సంఖ్య తగినంతగా ఉన్నా అవి సమితి విభాగాల రూపొందింపులో తమ ప్రాబల్యాన్ని వేయలేక పోతున్నాయని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ అభిప్రాయ పడినారు.

సమితి నేడు క్లిష్టమైన సమస్యల ఎదుర్కొంటున్నదన్నారు ప్రపంచాభిప్రాయాన్ని ప్రతిబింబించడానికి సమితి ఏర్పరచబడినా అది ఏర్పరచబడిననాటికి నేటికి ప్రపంచ పరిస్థితులు మారాయని అందువల్ల సమితినియమనిబంధనలలో కొన్ని మార్పులు అవశ్యకమని వివరించారు భారతప్రధాని. సమితికి సమర్థమైన కార్యవర్గం ఉండాలన్నారు

అఖిల భారత హరిజన ఎం.ఎల్.ఏల మహాసభ

వివరాల పరిశీలనకు జగజ్జీవనరాం ఇంట సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 10

వచ్చేనవంబర్ లో హైద్రాబాద్‌లో జరగనున్న అఖిలభారత షెడ్యూలు కులాలు, ట్రైబ్స్ శాసనసభ్యుల మహాసభ వివరాల్ని చర్చించే నిమిత్తము రైల్వేల మంత్రి శ్రీ జగజ్జీవనరాం ఇంట నేడొక సమావేశం జరిగింది. నవంబర్ ఆఖరివారంలో ఆ మహాసభకు ప్రారంభోత్సవం చేయవలసిందిగా నెహ్రూను కోరడానికి నిర్ణయించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి, శ్రీజె బి. ముత్యాలరావు, పృథ్వీసింగ్ ప్రభృతులు హాజరైనారు.

శ్రీ ముత్యాలరావు దేశమంతా పర్యటించి వివిధ రాష్ట్రమంత్రుల్ని కలసి చర్చలు జరుపుతున్నారు. శ్రీ పృథ్వీసింగ్‌కూడ కొన్ని రాష్ట్రాలలో పర్యటిస్తారు. ఆ మహాసభ షెడ్యూలు కులాలవారి పునరుద్ధరణ మార్గాన్ని అన్వేషిస్తుంది.

దీపావళి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉన్నది
తగ్గింపుధరలలో కొనుగోలుకు సంసిద్ధులై ఉండండి.
తక్కువ ధరలకు మంచిసరుకు దొరుకును,
తగ్గింపు 10 % మరియు 5 %
ప్రకాశ్ క్లాత్ స్టోర్
నాంపల్లి స్టేషన్‌రోడ్, (ఫోన్ నెం. 84686) హైద్రాబాద్.
(A. A)

విజయవాడ అభివృద్ధి నిర్మాణపు పనులు

8లక్షలు కేటాయించ బడినటుల

ప్రత్యేకాధికారి శ్రీఅజిత్‌సింగ్ ప్రకటన

విజయవాడ, అక్టోబరు 10

విజయవాడ పురపాలక సంఘము ఈసంవత్సరపు రోడ్లనిర్వహణమును, క్రొత్త రోడ్లను నిర్మించుటకు ఇతరమైన నిర్మాణ కార్యక్రమాలకుగాను 8లక్షల రూపాయలను ఖర్చు చేయడానికి అంచనాలను ఆమోదించింది. ఇందులో కొన్ని పనులు ఆమోదించబడ్డాయి. మరికొన్ని పెండర్లదశలోవున్నాయి. ఈ విషయాన్ని నేటి సాయంత్రము మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీఅజిత్ సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ చెల్లడించారు.

శ్రీఅజిత్‌సింగ్ తన గోష్ఠిలో విజయవాడలో సబ్‌వేవద్దనున్న సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని కాంస్య విగ్రహంగా చేస్తామనీ అక్కడనూ, ప్రకాశం పంతులు, రంగాజీగార్ల విగ్రహాల వద్దమాగల బ్లాక్ ప్లాటుఫారాలకు ఇనుప చట్రాలతో పిట్టగోడలుగట్టి, ఆకర్షవంతంగా చెట్లనునాటుతున్నామని చెప్పారు. అలాగే స్టేషను నుంచి వచ్చేరోడ్ ఏలూరు కాల్వమీదా, అలంకార్ థియేటర్ వద్దా మరో రెండు ఎత్తు ప్రదేశాలు (గుట్టలు) ఏర్పాటు చేస్తున్నామని కూడ ఆయనచెప్పారు.

పందులను తొలగించిన తర్వాత కైటుసాయిర్ నిర్మూలించడానికి గాను 30 మంది పనివాండ్లను నియమించామనీ 30 పాకీ రోడ్లు ఏర్పాటు చేశామనీ ఆయన చెల్లడించారు. ప్రజలు ఈవిషయంలో సహకరించంది పనులు సాగవనీ, వీధులు గలీజుచేసేవారికి అలాచేయవద్దని ప్రచారం శకటంమీద ప్రారంభించామనీ కూడా ఆయన చెప్పారు.

ఇంకా పిల్లలను వీధులలో మల విసర్జనకు కూర్చోబెట్టే వారికీ వారి తలిదండ్రులకూ శిక్షలు విధించబడగలవని కూడా ఆయన సూచించారు.

మున్సిపాల్టీ పెట్రోలు బంకు

విజయవాడ, అక్టోబరు 10

విజయవాడ మునిసిపాల్టీ అధీనములోవున్న 18 మోటారు శకటాలకు పెట్రోలు, డిసెల్ ఆయిల్ సప్లై చేయగలందులకు విజయవాడ మునిసిపాల్టీ ఒక పెట్రోలు బంకును స్వయముగా నిర్వహించదలచిందని, దీనివల్ల పొదుపు జరగడమేగాక ఉద్యోగులలో అవినీతి కూడ తొలగించడానికిసాధ్యం కాగలదని శ్రీఅజిత్ సింగ్ నేడు పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

కెన్యాలోని భారతీయులు

ఆఫ్రికన్‌లకు మనసా వాచా గౌరవభావం కలదని

ఎంబోయా ప్రకటన

నైరోబి, అక్టోబర్ 10

వ్యక్తిగతంగాను సమష్టిగాను భారతీయులతో సన్నిహితమైన స్నేహసంబంధాలను ఆఫ్రికన్‌లు కొనసాగింపదలుస్తున్నారని కెన్యాఆఫ్రికన్ నాయకుడు టాంఎంబోయా ప్రకటించాడు. కెన్యా ఇండియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ టాంఎంబోయా కెన్యాను మాతృభూమిగా చేసుకొన్న అన్ని తెగలవారికీ ఆఫ్రికన్‌ల హృదయాలలోనుమనస్సుల్లోను ఉన్నత స్థానమున్నది అని అన్నారు.

ఎంబోయా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రధానకార్యదర్శి వలస దేశాల ప్రజల విముక్తికి పోరాటంలో అగ్రగామిగా ఉన్న భారతదేశంనుండి ఇక్కడికి వచ్చామని స్థానిక భారతీయులు తలచినంత మాత్రాన చాలదనీ ఆఫ్రికన్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని గౌరవించాలని కోరారు.

యు. కె. నుంచి భారతదేశానికి విమానాలు

61,11వేల పౌండ్లు ఖరీదుచేసే విమానాలు

లండన్, అక్టోబర్ 10

1960 మొదటి ఎనిమిది నెలల్లో యునైటెడ్ కింగ్డమ్‌నుంచి పౌ॥ 61,11,000ల విమానాలను భారతదేశము కొన్నది. బ్రిటన్‌నుంచి విమానాలు కొన్న దేశాలలో భారతదేశానిదే అగ్రతాంబూలం. పౌ. 39,72,000లు చేసే విమానాల ఇంజన్లనుకూడా భారతదేశము యునైటెడ్ కింగ్డమ్ నుంచి కొన్నది. ఈ సంవత్సరము మొదటి ఎనిమిది నెలల్లో పౌ॥ 9,88,96,000ల విమానాలను యునైటెడ్ కింగ్డమ్ ఎగుమతి చేసినది. అంటే యుద్ధము ముగిసినప్పటినుంచి ఇంత వరకూ పౌ॥ 104,04,52,000ల విమానాలు యునైటెడ్ కింగ్డమ్‌నుంచి విదేశాలకు ఎగుమతి అయినవి. ఆగస్టులో పౌ॥ 49,00,000ల విమానాలూ, పౌ॥ 55,60,000ల విమానాల ఇంజనులూ ఎగుమతి అయినవి.

కార్వరి సం॥ ఆశ్వయుజ బ॥ షష్ఠి ఉ 7-17 మృగశిర ఉ 7-45 సా వ 5-10 మొ: 6-58 వరకు (శాలివాహన శకము: 19-7-1882) 1960 అక్టోబరు 11 మంగళవారము

"వెరవును లావును గలిగిన, పురుషులు లేరెట్లు లోకమున నెవ్వరికిన్ సిరి శాశ్వతంబె యని వగఁ బొరయఁడు ధీరుడు కలిమి పోకకు నధిపా".

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 11

మంగళవారం

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి యిప్పటికి మూడు సంవత్సరాల క్రింద స్థాపితమైనది. ఇటీవలనే అకాడమికి నియమావళి ననుసరించి క్రొత్త జనరల్ కౌన్సిల్ యేర్పాటు జరిగినది. ఇందులో మూడు విశ్వవిద్యాలయాలచేత యెన్నుకోబడిన ఆరుగురు, సంగీత నాటక అకాడమి యెన్నుకొనిన యిద్దరు, రాష్ట్రములో ఇరువది రెండు సాహిత్య సంస్థలచేత యెన్నుకోబడిన యిరువది నాలుగు మంది ప్రతినిధులతోపాటు ప్రభుత్వము నియమించిన యిరువది రెండు మంది సభ్యులు (యిందులో యిద్దరు స్త్రీలు) విద్యాశాఖ, ఆర్థికశాఖ కార్యదర్శులు యిద్దరు, ఆంధ్రేతర భాషల ప్రతినిధులు యిద్దరు కలిసి మొత్తము యేబది యెనిమిది మంది సభ్యులు చేరియున్నారు. రాష్ట్రానికి లలిత కళా అకాడమి యేర్పాటు కానందున, ఆ సంస్థ యెన్నుకొనవలసిన ప్రతినిధులు యిద్దరు మాత్రము యిందులో చేరలేదు. ఈ విధముగా అకాడమికి నియమావళి ప్రకారము క్రొత్త కౌన్సిల్ యేర్పడినది. నియమావళి ప్రకారము అకాడమి స్వయంపరిపాలనాధికారము కలిగిన సంస్థ. ఈ సంస్థలోని సభ్యులలో అధిక సంఖ్యాకులుసాహిత్య, సాంస్కృతిక సంస్థలచేతను, విశ్వవిద్యాలయాలచేతను యెన్నుకోబడి, ప్రతినిధులుగా పంపబడినవారై యున్నారు. ప్రభుత్వము నియమించిన సభ్యులనుగూర్చి పత్రికలలో కొంత విమర్శ జరిగినది. కొందరు యిందులో చేరలేదనునదియే యీ విమర్శలో ప్రధాన భాగము. నియమించవలసిన స్థానాలు యిరువది రెండు మాత్రమే. కాని యోగ్యులైన వారు యీ సంఖ్యకన్న యెన్నియో రెట్లు యెక్కువగా నున్నారు. అందుచేత అనివార్యముగా కొందరిని విడిచిపెట్టక తప్పదు. కావున ప్రభుత్వము నియమించిన సభ్యుల పట్టికను పరిశీలించి, యిందులో వీరు చేరలేదు, వారు చేరలేదు అని కొందరి పేర్లను పేర్కొనుట సరియైన విమర్శ కాజాలదు. ప్రభుత్వము నియమించిన వారందరును సర్వవిధాల అర్హులైనవారను సత్యమును యీ సందర్భమున గమనించవలసి యుండును.

గడచిన మూడు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి గావించిన కృషి గమనించదగియున్నది. ఈ సంస్థను ప్రభుత్వము స్థాపించినప్పటికిని, యిది స్వయంపరిపాలన సంస్థగా ఉద్దేశింపబడి, అందుకు అనుగుణమైన నియమావళి రూపొందించబడినది. గడచిన మూడు సంవత్సరాలలో యీ సంస్థ నిర్వహణయందు ప్రభుత్వము యెటువంటి జోక్యము కలిగించుకొనలేదు. నియమావళి ప్రకారము దానిని సవరించుహక్కు గూడ జనరల్ కౌన్సిల్‌కు మాత్రమే కలదు. అందుచేత ప్రభుత్వము కొందరిని నియమించు పద్ధతి సరికాదని జనరల్ కౌన్సిల్ భావించినచో, నియమావళిలోని ఆ సూత్రమును యెప్పుడైనను సవరించుకొనవచ్చును. గడచిన మూడు సంవత్సరాలలో అకాడమి చేసిన పని ప్రశంసనీయమైయున్నది. రెండువేల రూపాయల విలువగల రెండు బహుమతులను అకాడమి రెండు సంవత్సరాలలో యిచ్చినది. మొదటి బహుమతి నన్నెచోళుని కవిత్వమునుగూర్చిన గ్రంథానికి, రెండవది 19వ శతాబ్దపు తెలుగు వాఙ్మయమును గూర్చి రచితమైన గ్రంథానికి యీయబడినది. ఈ శీర్షికలపైన వచ్చిన గ్రంథాలలో ఉత్తమమైనవానికి పై బహుమతులను యిచ్చుట జరిగినది. దీనితోపాటు తెలుగు సామెతలను మరియు నుడికారాలను యేరి కూర్చి, రెండు సంపుటాలుగా ప్రకటించుట జరిగినది. ఈ సంపుటాలను పరిశీలించినచో, యీ కృషి స్వరూపము వెల్లడి కాగలదు. నన్నయ భారతమును పరిశీలించి, పదప్రయోగకోశమును సిద్ధము చేయుటయు, ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతాలలోని వ్యవసాయ పదాలను యేరి కూర్చి, వ్యవసాయ వృత్తి పదకోశమును సిద్ధము చేయుటయు జరిగినది. ఈ రెండు పుస్తకాలు త్వరలో ప్రకటితము కానున్నవని తెలుసుకొనుటకు సంతోషించుచున్నాము. అంతేకాదు, నన్నయ సమకాలిక కవులను గూర్చిన పదప్రయోగ కోశము, తెలుగు ధాతువుల నిఘంటువు కూడ సిద్ధము చేయబడుచున్నదని తెలియుచున్నది. ఈ కృషి మిక్కిలి ప్రశంసనీయమైయున్నది. గద్వాల సంస్థానములోని తాళపత్ర గ్రంథాలను సంపాదించి, ఒక కేటలాగును సిద్ధము చేయుట జరిగినది. తెలుగు సాహిత్యముతోపాటు ఉర్దూ భాషాభివృద్ధికి గూడ దోహదము కలిగించు కార్యక్రమములను నిర్వహించి, యీ అకాడమి అల్పసంఖ్యాక భాషా వర్గాల సహకారమును; సుహృద్భావమును పొందుట అభినందించదగిన విషయము. గడచిన మూడు సంవత్సరాలలో ఉర్దూ భాషయందు రెండు సంపుటాలను (ఒకటి కావ్య సంకలనము, రెండవది గద్య సంకలనము) అకాడమి ప్రకటించినది. పది మంది ప్రసిద్ధ ఉర్దూ రచయితలకు బహుమతులనుయిచ్చి ప్రోత్సహించినది. మరొక పదిమంది ప్రసిద్ధ ఉర్దూ రచయితలకు యీ సంవత్సరము ఆర్థిక రూపముగా పారితోషికములను యిచ్చుటకు నిశ్చయించినది. ఈవిధముగా యీ మూడు సంవత్సరములలో అకాడమి గావించిన కృషి సర్వవిధాల అభినందించదగియున్నది.

ఈ మూడు సంవత్సరాలలో అకాడమిని సువ్యవస్థితముగా నిర్వహించుట జరిగినది.

ఈవారము జరిగిన అకాడమి నూతన జనరల్ కౌన్సిల్ సమావేశములో తిరిగి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారే అధ్యక్షులుగా యెన్నుకోబడుటయు, తమ కార్యనిర్వాహకవర్గమును నియమించు అధికారము వారికే జనరల్ కౌన్సిల్ సంక్రమింపజేయుటయు జరిగినది. త్వరలోనే అకాడమి నూతన కార్యవర్గము ప్రకటితము కాగలదని ఆశించుచున్నాము. తిరిగి అధ్యక్షులుగా యెన్నికైన గోపాలరెడ్డిగారిని మేము అభినందించుచున్నాము. గడచిన మూడు సంవత్సరాలలో జరిగిన కృషికి అకాడమి కార్యనిర్వాహకవర్గమును యీసందర్భమున మేము ప్రత్యేకముగా అభినందించుచున్నాము. ఇకముందుగూడ అకాడమి పూర్వము వలెనే ద్విగుణీకృతోత్సాహముతో, సమర్థతతో, పట్టుదలతో సారస్వతాభివృద్ధికి కృషి చేయగలదని ఆశించుచున్నాము. అకాడమి నూతన సభ్యులకు మా అభినందనలు.

రాష్ట్రములో యిప్పటివరకు సాహిత్య అకాడమి మరియు సంగీత, నాటక అకాడమీలను యేర్పాటు చేయుట జరిగినది. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారి శ్రద్ధాసక్తులే యీ రెండు అకాడమీల స్థాపనకు కారణభూతమైనవి. లలిత కళా అకాడమీగూడ త్వరలో స్థాపితము కాగలదని ఆశించుచున్నాము. ఈ విధముగా సాహిత్య, సాంస్కృతిక రంగాలలో నిర్మాణాత్మకమైన కృషిని ప్రోత్సహించుచున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును, విద్యామంత్రి శ్రీ యస్.బి.పి. పట్టాభి రామారావుగారిని మేము అభినందించుచున్నాము.

అస్సాం రాష్ట్రంలో అధికార భాషలు

అస్సామీ, ఇంగ్లీషుల ప్రవేశపెట్టుతూ బిల్లు ప్రతిపాదన

షిల్లాంగ్, అక్టోబర్ 10

అస్సాం రాష్ట్రములో అధికార భాషలుగా అస్సామీని ఇంగ్లీషును ప్రకటించే బిల్లు నేడు రాష్ట్రశాసనసభలో అస్సాం ముఖ్యమంత్రి విమలప్రసాద్ చాలిహాచే ప్రతిపాదింపబడినది.

ఇంగ్లీషు స్థానే ముమ్ముందు హిందీ అధికార భాషగా చేయబడగలదు. ఈ బిల్లులోని ఎనిమిదవ క్లాజు భాషాపరమైన అల్పసంఖ్యాకులకు తగు రక్షణల ఇవ్వబడుతున్నది.

బ్రహ్మపుత్ర లోయ జిల్లాలలోని అస్సాం మాట్లాడే ప్రజలు దీర్ఘకాలముగా ఆందోళన చేసిన ఫలితముగా నేడు ఈబిల్లు ప్రవేశపెట్టబడినది ఈ రాష్ట్ర భాషాసమస్య మీదనే ఈమధ్య అస్సాంలో కొట్లాటలు బయలుదేరి చాలా నష్టము సంభవించి వేలాది నిర్వాసితు లయినారు. అందువల్లనే అస్సాంతోపాటు హిందీని గూడా ముమ్ముందు రాష్ట్రభాష చేయడానికి ఈ బిల్లులో అవకాశము కల్పించబడుతున్నది. కాచార్ జిల్లాలో పూర్తిగా బెంగాలీ మాట్లాడేవారే ఉన్నారు. కొండ జిల్లాలు ఐదింట మూడు జిల్లాలలో అస్సాంను అధికారభాష చేయటకు వ్యతిరేకతగలదు. భారతరాజ్యాంగము అనుమతించేవరకు ఇంగ్లీషువాడకముగూడా కొనసాగుతుంది తర్వాత సెక్రెటేరియట్ ఇతర ఆఫీసులలో హిందీ ప్రవేశపెట్టబడుతుంది. కాచార్ జిల్లాలో బెంగాలీ ఉపయోగింపబడుతుంది. కొండ జిల్లాలలో ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలలో ఏభాష వాడకములో ఉందో అదే ఉంటుంది.

కరాచిలో భారత హైకమీషనర్

నేడే వి. పి. త్రివేదిచే పదవీ స్వీకారం

కలకత్తా, అక్టోబర్ 10

పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్‌గా నియమింపబడిన వి.పి.త్రివేది కలకత్తా మీదుగా కొత్తఢిల్లీ వెళ్ళారు. ఢిల్లీలో భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదించి కరాచిలో తమ ఉద్యోగాన్ని స్వీకరించడానికి వెళ్ళుతారువీరు.

ప్రయివేటు పార్టీలద్వారా గాక ప్రభుత్వ స్థాయిలో భారతదేశంతో వ్యాపార సంబంధాల పునరుద్ధరణను పాకిస్తాన్ వాంఛిస్తున్నదని డమ్ డమ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వీరన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావ సంబంధాలు పెంపొందుతున్నందున తూర్పు పాకిస్తాన్‌నుండి భారత దేశానికి వలసవచ్చే వారి సంఖ్య గూడా తగ్గుతున్నదని శ్రీ త్రివేది సూచించారు. డక్కాలో వీరు గడచిన ఏడు నెలలనుండి భారత డిప్యూటీ హైకమీషనర్‌గా పనిచేశారు. రేపు వీరు కరాచిలో తమ నూతన పదవిని స్వీకరించగలరు.

అయూబ్ ప్రసంగం; మోమిన్ల ఖండన

హైద్రాబాద్, అక్టోబర్ 10

జనరల్ అయూబ్ ఖాన్ ప్రసంగం భారత-పాకిస్తాన్ సంయుక్త ప్రకటనకు, పాకిస్తాన్ ప్రజల అభిమతానికి వ్యతిరేకముగా వున్నదని అఖిలభారత మోమిన్ కాన్ఫరెన్స్‌వారి ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గమువారు నిన్న ఇచట ప్రకటించారు.

భారత ప్రధాని నెహ్రూకు పాకిస్తాన్ ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చుటద్వారా భారతప్రజలపట్ల తమ సుహృద్భావాన్ని, స్నేహశీలాన్ని వ్యక్తపరచారని, పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టిన జనరల్ అయూబ్ ఖాన్ స్వల్పప్రయోజనాలకై అతిముఖ్య ప్రయోజనాలను పీడనాడుటను అచటి ప్రజలు సహించబోరన్న తమ విశ్వాసాన్ని కమిటీవారు ఒక తీర్మానములో తెలిపారు.

కాబుల నీటి ఒప్పందము మాదిరిగానే భారత-పాకిస్తాన్‌ల మధ్యనున్న ప్రధాన తగాయిదాలుకూడ పరిష్కారము కాగలవన్న విశ్వాసాన్ని మోమిన్ కమిటీవారు ప్రకటించారు.

పొదుపు ఉద్యమ అభివృద్ధికి చర్యలు

ఇంకా ఏజంట్లను ఎక్కువ చేయాలని శ్రీమతి సిన్హా

బొంబాయి, అక్టోబర్ 10

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రిణి పునర్నిర్మించబడిన జాతీయ పొదుపు కేంద్ర సలహాబోర్డు అధ్యక్షురాలు అయిన శ్రీమతి తారకేశ్వరీసిన్హా నిన్న ఇక్కడ బోర్డు సమావేశములో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పొదుపు ఉద్యమము యింకా జయప్రదము కాలేదన్నారు. ఇంకా ఎక్కువమంది ఏజంట్లు, పంచాయతీలవంటి ఏజంటు సంస్థలూ అవసరమన్నారు.

పంచాయతీలను అధికార పూర్వకమైన ఏజంట్లుగా నియమించడానికి కేంద్ర ప్రభుత్వము యిటీవల అనుమతిచ్చింది.

అన్ని రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులూ వచ్చి యీ కేంద్ర బోర్డు సమావేశములో పాల్గొన్నారు. రాష్ట్ర బోర్డుల కార్యకలాపాల్ని సమన్వయపరచడానికిది ఏర్పాటు చేయబడింది.

మంత్రుల ప్రయాణ అలవెన్సులు

హైద్రాబాద్, అక్టో 10

మంత్రుల ప్రయాణ అలవెన్సులలో రాష్ట్రగవర్నర్ ఈదిగువవిధంగా సవరణచేశారు: తనకొసగబడిన ప్రభుత్వకారుతోపాటు డిపార్టుమెంటుకారును ఏ మంత్రేకాని వాడిన యెడల ఆ కారుకు నిర్ణయింపబడిన కిరాయను చెల్లించిన పక్షంలో మైలుకు 50నయా పైసల బత్తాను ఆ మంత్రి పొందును. లేదా పెట్రోలు, ఆయిల్ కయ్యే ఖర్చును భరించిన 33 1/3 నయా పైసల బత్తాను పొందును.

ఒరిస్సా రాష్ట్రి 3వ ప్రణాళిక

రు. 182 21 కోట్ల మేరకు స్కీములు

కటక్, అక్టోబర్ 10

ఒరిస్సా రాష్ట్రపు మూడవప్రణాళిక ముసాయిదాలో రు. 182 21 కోట్లు ఖర్చు ప్రతిపాదింప బడినది. ఒరిస్సా రెండవ ప్రణాళిక ప్రమాణం రు. 110.90 కోట్ల మేరకు కలదు. ఈ నెల 24 న సమావేశమయ్యే ఒరిస్సా రాష్ట్ర శాసనసభ సమావేశములో ఈముసాయిదా ప్రణాళికపై చర్చ జరుగుతుంది. నవంబర్ 4, 5 మరియు 7 వ తేదీలలో ఈప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ప్లానింగ్ కమిషనుతో చర్చలు జరుపుతారు. మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకయి రు. 89 9 కోట్లు ప్రత్యేకింపబడినది. సమాజాభివృద్ధి కార్యక్రమాలకు రు. 4 99 కోట్లు కేటాయింపబడినవి. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రు 42 40 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రు. 29.21కోట్లు, వ్యవసాయానికి రు. 17.25 కోట్లు, రవాణా సౌకర్యాల అభివృద్ధికి రు. 11 02 కోట్లు, చిన్నతరహా పరిశ్రమలకు రు. 5.96 కోట్లు ప్రత్యేకింపబడినవి.

వెనుకబడిన వారికి లభిస్తున్న సౌకర్యాలు

ఇంకా కొనసాగించబడాలని

కేంద్ర మంత్రి దేశ్‌ముఖ్

పాట్నా, అక్టోబర్ 10

వెనుకబడిన తరగతుల వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు తగినంతగా అభివృద్ధి అయ్యేవరకూ రాజ్యాంగం క్రింద ప్రస్తుతం వెనుకబడిన తరగతులవారు అనుభవిస్తున్న సౌకర్యాలు కొనసాగించబడాలని కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ నిన్న ఇక్కడ బీహార్ వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ సమావేశంలో అన్నారు.

వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో ఎట్టి మార్పూ రాలేదు గనుక అలాంటి ఎట్టి ప్రయత్నాన్నయినా ఎదిరించాలని ఆయన వెనుకబడిన తరగతులవారికి చెప్పారు. ఆయన అఖిలభారత వెనుకబడిన తరగతుల సంఘానికి అధ్యక్షుడు కూడ.

1965 తరువాత ఇంగ్లీషు వాడకం

అంగ్లేజిహటావో అఖిలభారత కమిటీ నిరసన

హైద్రాబాద్, అక్టోబరు 10

అంగ్లేజిహటావో అఖిలభారతకమిటీ నిన్న శ్రీ వంచేమాతరం రామచంద్రరావు, (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతలో సమావేశమై 1965కు మించి ఇంగ్లీషును కొనసాగించడానికి రాష్ట్రపతి, ప్రధాని యిచ్చిన హామీలకు నిరసన తెలిపింది.

ఇంగ్లీషు వాడకాన్ని వెంటనే నిలిపి వేయాలనీ, ఆ విధముగా అన్ని రాష్ట్రాలలో ఆందోళనలు జరపాలనీ కమిటీ ఒక తీర్మానములో విజ్ఞప్తి చేసింది. పార్లమెంటు శాసనసభలలో ఎవరూ ఇంగ్లీషులో ప్రసంగించరాదని కమిటీ కోరింది.

ఆదిలాబాద్ జిల్లాలో 100 గ్రామాల్లో కన్సాలిడేషన్

హైద్రాబాద్, అక్టోబర్ 10

ఆదిలాబాదుజిల్లాలోని 100గ్రామాలలో భూకమతాల సమీకరణ కార్యక్రమాన్ని నిర్వహించుటకుగాను హైదరాబాదులోని భూకమతాల కన్సాలిడేషన్ డైరెక్టర్‌ను రాష్ట్రగవర్నర్ నియమించారు.

భారత ప్రధాని తిరుగు ప్రయాణం

న్యూయార్క్, అక్టోబరు 10

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశములో పాల్గొని ప్రధానినెహ్రూ ఆదివారం సాయంత్రం ఎయిర్ ఇండియా విమానంలో లండన్‌కుబయలుదేరారు.

నిన్న సాయంత్రం భారత కాలమానం ప్రకారము 7-21 నిముషాలకు నెహ్రూ విమానం లండన్‌కు బయలుదేరినది. ఆయన యీవేళ లండన్ చేరారుకూడా. శ్రీనెహ్రూ లండన్ నుండి బయలుదేరి బాన్‌లో కూడ ఆగి ఢిల్లీకి వెళ్తారు.

జనవాక్యం వారపత్రిక

పాలకొల్లు, అక్టోబరు 10

శ్రీజాన నాగేశ్వరరావు(ఎడిటర్ పల్లిపరుగా) "జనవాక్యం" అనే వారపత్రిక పాలకొల్లు నుండి ప్రచురించుటకు నరసాపురం ఫస్టుక్లాసుమేజిస్ట్రేట్ వారి వద్ద డిక్లరేషన్ యిచ్చారు. పత్రిక నవంబరు 1 వతేదీ నుండి నడుపబడుతుంది.

గ్రామీణ పారిశ్రామికీకరణ

చిన్నతరహా పరిశ్రమలకు ఎక్కువడబ్బు కేటాయించాలని పంజాబ్ ముఖ్యమంత్రి

చండీఘర్, అక్టోబర్ 10

మూడవ ప్రణాళికలో భారత ప్రభుత్వం చిన్నతరహా మరియు గ్రామీణ పరిశ్రమలకై కేటాయించబడిన రు. 250 కోట్లు చాలా కొద్ది మొత్తమని గ్రామీణ పారిశ్రామికాభివృద్ధికై ఇంకా ఎక్కువ మొత్తం అవసరమని పంజాబ్ ముఖ్యమంత్రిసర్దార్ ప్రతాపసింగ్ కైరన్ అన్నారు.

అఖిలభారత చిన్నతరహా పరిశ్రమలబోర్డు 17 వ సమావేశం ఇక్కడ జరుగుతున్నది ఈసమావేశానికివచ్చిన అతిథులకు స్వాగతం చెప్పుతూ శ్రీకైరన్ చిన్నతరహా పరిశ్రమలకై 3 వ ప్రణాళికలో కేటాయింపబడే మొత్తములో 50 శాతం గ్రామాలకై వినియోగింపదలుపడాన్ని ఆహ్వానించారు. ఇంతకన్నా గ్రామీణ పారిశ్రామికీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించడం తగునన్నారు.

అమెరికా-రష్యా సత్సంబంధాలు

టెలివిజన్ ఇంటర్వ్యూలో

కృశ్చేవ్ ప్రకటన

న్యూయార్క్, అక్టో 10

అమెరికా గూఢచారి విమాన సంఘటన మిత్రకార్యంకాదని రష్యా భావించడము దానిమీద పెద్దతుఫాను చెలరేగడమూ ఎంతగా జరిగినప్పటికి తుఫానువెంట ప్రశాంతి తప్పదు కనుక యీ వ్యవహారంలో కూడా ప్రశాంత వాతావరణం కాలక్రమేణా ఏర్పడకపోదని రష్యాప్రధాని నికిటా కృశ్చేవ్ ఆశాభావం వెల్లడించాడు.

గత రాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పాల్గొంటూ కృశ్చేవ్ తాను అమెరికాలో పర్యటించి వెళ్ళేప్పుడు ఉభయ దేశాల సంబంధాలు స్నేహ పూర్వకంగా మారగలవని భావించానని దాని తరువాత గూఢచారి సంఘటన సంభవించడంతో మా హృదయాలు చాల తీవ్రతకు గురయ్యాయనీ అది సహజంకాదా అని అన్నాడు.

అమెరికా కొత్త అధ్యక్షునితోవచ్చే యేడు తాను సమావేశమై శిఖరాగ్ర చర్చలు జరుపుతాననికూడా కృశ్చేవ్ అన్నాడు.

కృశ్చేవ్ తన ఇంటర్వ్యూలో పలుసార్లు అమెరికా రష్యాలమధ్య సత్సంబంధాలనే తాము కోరుతున్నామని ప్రకటించాడు. ఆయన నాటకీయంగా చేతులు చాపుతూ "నాకు యుద్ధం కావలా? నాకుపిల్లలున్నారు, మనుమలు మనుమరాండ్రు కూడా ఉన్నారు" అన్నాడు.

కృశ్చేవ్ తన ఇంటర్వ్యూలో బెర్లిన్ సమస్య, నిరాయుధీకరణ సమస్య, ఐక్యరాజ్యసమితి వ్యవహారం మున్నగునవి కూడా చర్చించాడు. చైనా వ్యవహారం మాత్రం ఎత్తుకోలేదు.

సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్

అదేస్థానంలో ఉండాలని

ప్రధాని నెహ్రూ

న్యూయార్క్, అక్టో 10

సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డు తమ ఉద్యోగాన్ని కొనసాగించాలని నిన్న రాత్రి ప్రధాని నెహ్రూ అన్నారు. సమితి వ్యవస్థలో కార్యవర్గ స్థానాన్ని ఏ విధంగా పటిష్టం చేయాలో ఆలోచించాల్సి ఉంటుందని సూచించారు వీరు.

టి. బి. నీళ్ళ అమ్మకము

సెక్రటేరియట్ కార్యాలయంలో

హైద్రాబాద్, అక్టోబర్ 10

టి. బి. నీళ్ళ వారం తుది రోజున, మొన్న, సెక్రటేరియట్ కార్యాలయంలో వినియోగార్థమై ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయి కొన్ని నీళ్ళను తీసుకొన్నారు.

ప్రభుత్వ వివిధ కార్యదర్శులకోరికపై రు. 1,477/- విలువ చేసే నీళ్ళను క్షయనివారణ సంఘ కార్యదర్శి ఒక ముక్తసరి సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందచేశారు.

ఈ విషయంలో ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి తీసికొనుచున్న ప్రత్యేక శ్రద్ధపట్ల సంఘంవారు కృతజ్ఞతలను తెలిపిన లేఖ నొకదానిని ఆ సందర్భములో కార్యదర్శి చదివారు.

అదేరోజు సాయంత్రం ఉపాధ్యాయులతో కూడుకొన్న ఒక సమావేశాన్ని జిల్లా విద్యాధికారి యేర్పాటు చేశారు. అందులో నీళ్ళ సందేశాన్ని తెలుపుతూ, ఈ ఉద్యమంలో ప్రతి పాఠశాల పాల్గొనాలని టి. బి. సంఘ కార్యదర్శి వారిని కోరారు.

గుడ్డిపిల్లలు ఆడుకొనేందుకుబంతి

లండన్, అక్టో 10

ఇతరుల సహాయం అవసరం లేకుండా గుడ్డిపిల్లలు ఆడుకునే బంతిని బ్రిటన్‌లో తయారు చేశారు. ఈబంతిలో విద్యుచ్ఛక్తి పరికరం ఉంటుంది. విసరివేయగానే ఒకచోట పడుతుందిబంతి. లోపలి విద్యుచ్ఛక్తి పరికరము సన్నగా నవ్వడిచేస్తుంది. ఆనవ్వడిని బట్టి గుడ్డిపిల్లలు మెల్లిగా దాని దగ్గరకుపోయి తీసుకుంటారు. అంధుల సహాయానికి పనిచేసే రాయల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వార్షిక నివేదికలో యీ సంగతి ఉన్నది.

అంధులకు చదువు నేర్పడానికి ఉపయోగించే పుస్తకాలను చిన్నవిగా తయారుచేసే పద్ధతిని కూడా రూపొందించారు.

ఈ యేడు ఈసంస్థ పౌ॥10,00,000లుఖర్చుచేసినది. పాఠశాలలూ, శిక్షణ కేంద్రాలవంటి వాటి ద్వారా అంధులకు ప్రయోజనకరమైన వృత్తులను నేర్పించుతున్నది.

నూలు పట్టుబడి

వరంగల్లు, అక్టో 10

దరిదాపు ఒక సంవత్సరము క్రితం మద్రాస్ నగరంలోని బుకింగ్‌హామ్ మరియు కర్ణాటక మిల్లులో చోరీ చేయబడిన ఏడు లక్షల రూపాయల విలువ చేసే నూలునుండి స్థానిక వర్తకులవద్ద పన్నెండు వేల రూపాయల విలువ చేసే నూలును మద్రాస్ నగర పోలీసు (క్రైమ్) సంబంధించిన ఇన్సుపెక్టర్ మరియు సబ్ ఇన్సుపెక్టర్ వరంగల్లు నగర పోలీసు సబ్ ఇన్సుపెక్టర్లు శ్రీయుతులు. చారీ మరియు సంజీవరావుగార్ల సహాయంతో స్వాధీన పరచుకొన్నారు.

పజులొద్దీన్ అనే మద్రాస్ నివాసి చోరీ మాటను స్థానికవ్యాపారులకు రసీదుల ద్వారా వర్తకులకు అమ్మినట్లు తెల్పబడుతూన్నది. వర్తకులు బ్యాంకులలో డబ్బు కట్టి

★ ఆకాశవాణి ★

* హైదరాబాద్-ఎ *

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, అక్టోబర్ 12

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: సరాళిన బ్రహ్మేంద్ర కీర్తనలు 7-00 తె-వా, 7-15 జె. వెంకట్రామన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం, మితిమీరితే: హాస్యములో ప్రసంగము, వెన్నెల పాటలు సౌందర్యతిలక, సీరియల్ నవల, ఇష్టాగోష్ఠి, మంగళం, 1-20 లయ విన్యాసం: 1-30 తె-వా, 2-00 ఘులామ్ మహమ్మద్ ఖాన్: సారంగి 2-10 ఉ. వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 తీన్ ఘంటే నాటిక (ఉర్దూ), ఘజల్ 7-00 తె-వా, 7-15 అబాన్ ప్రదాన్, తమిళ్ కావ్యపంచక్ వళయపతి (హిందీ) 7-30 రేడియోవార్తావాహిని 7-40 విరామ సంగీతము 7-45 ఖేల్ కే మైదాన్ మేం సమీక్ష (ఉర్దూ) 7-55 విరామసంగీతం 8-00 విజయవాడవలె 8-30 ఘులాం మహమ్మద్ ఖాన్: సారంగి 8-45 డి. శంకరబాయ్: ఖయాల్ శంకరా 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండిరిలే 9-55 సుగమ్ సంగీత్ 10-00 శంకరబాయ్: ఖయాల్ బరవ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 జె. వెంకటరామన్ 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము సీతమ్మ-పాట, కొండమీద పంటలు, ప్రసంగము, ఫిల్మ్‌రికార్డు, మన పంచవర్ష ప్రణాళిక: పెట్టుబడి ప్రసంగము. ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషా లేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం. వా, 9-15 సంగీత నాటకగీతాలు 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

* విజయవాడ *

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము 6-40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళాసమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 గాత్రసంగీతము 1-50 తె. వా; 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-30 క్లారినెట్ నిలయ విద్యార్థులకు 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండిరిలే) 7-40 లలిత సంగీతం: పి. విక్టర్ 8-00 ముద్దుకుప్పాయి, నాటిక, రచన: కాటూరి వెంకటేశ్వరరావు 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము 9-00 ఆంగ్లమునవార్తలు 9-15 లలితసంగీతం, పి. విక్టర్ 9-30 ఆంగ్లములో 9-5) గాత్రసంగీతము 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

గుంటూరుకు ఎన్నికలు

త్వరలో జరపాలని

మండల కాంగ్రెసు తీర్మానం

గుంటూరు, అక్టోబర్ 10

ఈనెల 9వ తేదీన ఇక్కడ శ్రీ వి. అంకిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో 45మండల కాంగ్రెస్ కమిటీవారు పురపాలక సంఘపు ఎన్నికలను వెంటనే జరిపించుమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మరొక తీర్మానములో ఈజిల్లాకు రసాయనిక ఎరువులు ఇంకా ఎక్కువ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంగడి గుంట, గుంటూరు తోట, పాత గుంటూరులకు నీటి ఎలెక్ట్రిక్ సౌకర్యాలను కలిగించాలని స్పెషల్ ఆఫీసరు కోరుతూ తీర్మానించారు కూడా.

పారిశ్రామిక వాడలో

స్టేటు బ్యాంకు

మటమట, అక్టోబర్ 10

ఇచ్చట పారిశ్రామిక వాడలో శ్రీ జి. ఎస్. రాజు స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా పే ఆఫీసు నొకదానికి ప్రారంభోత్సవము జరిపారు. ఆంధ్రప్రదేశ్ చిన్న పరిశ్రమల సంఘాధ్యక్షుడు శ్రీరామకృష్ణ అధ్యక్షత వహించారు. బ్యాంకు ఏజంటు శ్రీ పి. సీతాపతిరావు సభికులకు స్వాగతము చెప్పారు. శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు, శ్రీ బి. కృష్ణారావు, శ్రీ టి. ఎల్. స్వామి, శ్రీ పద్మనాభరావు, శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు ప్రసంగించారు. శ్రీ వెంకటేశ్వరరావు అభినందనలతో సభ ముగిసింది. (స్వ.వి)

భారతీయ లోహ కార్మికుల ప్రతినిధి వర్గం

సోవియట్ దేశంలో పర్యటన

మాస్కో, అక్టో 10

భారతదేశపు లోహ, యంత్ర నిర్మాణ పారిశ్రామిక కార్మికజాతీయ సమాఖ్య ప్రతినిధివర్గం యిప్పుడు సోవియట్ దేశంలో పర్యటిస్తున్నది; యీ ప్రతినిధివర్గం నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సోవియట్ భారత దేశాలమధ్య నిపుణుల ప్రతినిధివర్గాల రాకపోకలు ఎక్కువ కావాలని చెప్పారు.

సామ్యవాద వ్యవస్థలో పారిశ్రామికీకరణలో మహత్తర ప్రగతిని సాధించిన సోవియట్ దేశానికి తమ ప్రతినిధివర్గం రావడం తమకు గొప్ప ప్రాముఖ్యంగల విషయమని ఇలియాస్ అన్నారు.

సోవియట్ దేశంలో యీ ప్రతినిధివర్గం మాస్కో, లెనిన్‌గ్రాడ్, తిబిలిసి, సుఖుమీ నగరాలను సందర్శించింది. అనేక కర్మాగారాలను చూసింది, కార్మికులతో, ఇంజినీర్లతో నిర్వాహకులతో చర్చించింది.

మమ్ములను ముగ్ధులను చేసినదిసోవియట్ పారిశ్రామికీకరణ ప్రగతి ఒక్కటేకాదు; పారిశ్రామిక ప్రణాళికలను ఆచరణలో పూర్తిచేయాలనీ, లక్ష్యాలకుమించి పూర్తిచేయాలనే ప్రజల ప్రగాఢ వాంఛకూడా మమ్ములను ముగ్ధులను చేసింది అన్నారు ప్రతినిధివర్గ నాయకుడు.

సోవియట్ పరిశ్రమలలో విస్తృతంగావున్న స్వయం చలనీకరణ గూర్చి చెబుతూ ఆయన పెట్టుబడిదారీ దేశాలలో జరిగేటట్టుగా యిక్కడ స్వయం చలనీకరణ నిరుద్యోగాన్నీ, దారిద్ర్యాన్ని తెచ్చిపెట్టదు అన్నారు. ఇక్కడ పనిని సులభం చేయడానికి ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి అది ఉద్దేశించబడింది. సోవియట్ యూనియన్లకు స్వాతంత్ర్యమూ, ప్రజాస్వామ్యమూలేవని మితవాద పెట్టుబడిదారీ పత్రికలలో వెలువడే ఆరోపణలగూర్చి చెబుతూ మహమ్మద్ ఇలియాస్ ఇలా అన్నారు: "ఈ ప్రకటనలన్నీ నిజాన్ని చూడలేని చూడదలచుకోనివారు దుర్బుద్ధితో చేసే అభూత కల్పనలుతప్ప మరేమీ కాదని మా పర్యటనవల్ల సంభాషణల వల్ల మాకు పూర్తినమ్మక మేర్పడింది. (టాస్)

కేరళ శాసన సభ్యుని మృతి:

అసెంబ్లీ వాయిదా

శ్రీవేండర్రం, అక్టోబరు 10

నిన్న ఇక్కడ చనిపోయిన కేరళ శాసనసభ్యుడు డా॥ ఎ. మీనన్ పట్ల గౌరవపురస్సరంగా యీవేళ కేరళ శాసనసభ ఎట్టి కార్యక్రమము జరుపకుండా వాయిదాపడింది. ఈవేళనచివాలయానికి, రాష్ట్రంలోని రెండు వైద్య కళాశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

ఉపాధ్యాయుల జీతాలు

15వ తేదీవరకు యిప్పించాలని

ఖమ్మం సంఘం విజ్ఞప్తి

ఖమ్మం, అక్టోబర్ 10

ఉపాధ్యాయుల జీతాలు ఈ నెల 15వ తేదీవరకే లోగడ యిచ్చినట్లు ఒక నెలజీతం "వండుగ అప్పు" క్రింద ఇప్పించవలసిందని, దీపావళి పండుగ కూడా ఆంధ్రులకు-అతి ముఖ్యమైన పర్వదినమనీ ఖమ్మం పట్టణ ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి రంగారావు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిని అందజేశారు.

లోగడ పండుగ అప్పు క్రింద ఇచ్చిపైకము గత సెప్టెంబరు నెలజీతంలో పూర్తిగా చెల్లించడము జరిగిందనీ కావున దీపావళి పండుగ నిమిత్తము ఉపాధ్యాయులకు ఈనెల జీతాలు 15వ తేదీవరకు అందునట్లువారు కోరారు.

... ...

గార్ల గీత పారిశ్రామిక సంఘము పక్షముగా అక్టోబరు 2 గాంధీజయంతి సందర్భముగా సంఘ అధ్యక్షులు శ్రీ రాఘవులు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సొసైటీ కార్యాలయంలో శ్రీరాఘవులు జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

సభలో గార్ల మండల కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. శంకర్రావు, కార్యదర్శి శ్రీ పి. జల్ రాం తదితరులు ప్రసంగించారు.

ఎల్లారెడ్డి సమీపంలో బస్సు ప్రమాదం

పలువురికి గాయాలు ఇరువురికి తీవ్రమైన గాయాలు

యెల్లారెడ్డి, అక్టో 10

7-10-60 నాడు గవర్నమెంటు బస్సు నెం. 1708 ఎ. పి. జడ్. పగలు రెండింటికి నిజాంసాగర్ నుండి కామారెడ్డి వెళ్ళుచుండగా తాలూకాయెల్లారెడ్డికి రెండు మైళ్ళ సమీపములో ప్రమాదముజరిగి బస్సు రోడ్డు క్రిందికి పడిపోయినది. ప్రయాణీకులు మొత్తం ఏబది రెండుమంది గాయాలకు గురియైనారు. వీరిలో ఇరువురు అధిక ప్రమాదములో నుండిరి. ఈ వార్త వినగానే శ్రీ పి. బాలగౌడ్ (మండల కాంగ్రెసు అధ్యక్షుడు) గవర్నమెంట్ ఆసుపత్రికివెళ్ళి స్టాఫ్‌ను వెంబడించుకొని ప్రమాద స్థలమునకుపోయి తగిన సదుపాయములు కలిగించి విమాదమునకు గురియైన వారిని యెల్లారెడ్డి ఆసుపత్రికి చేర్చినారు.

ఇన్‌ఛార్జి సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీస్ యెల్లారెడ్డిగారికి ఈ వార్త అందగానే వారుకూడ తన పి. సి.లయుక్తముగా ప్రమాద స్థలానికి వచ్చిరి.

శ్రీ గోతభద్రయ్యగుప్త (మండల కాంగ్రెసు కార్యదర్శి) కూడ ప్రయాణీకులకు తగిన సదుపాయములు చేసిరి.

కమ్యూనిస్టులతో ఫ్రంట్ వారి లాలోచీ

ఆలేరు బ్లాక్ సమితి ఎన్నికల వ్యవహారం

ఆలేరు, అక్టో 10

భువనగిరి తాలూకా ఆలేరు బ్లాక్ సమితి ఎన్నికలు భువనగిరి రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ పర్యవేక్షణలో బ్లాక్ కార్యాలయంలో జరిగినవి. అధ్యక్షుడుగా శ్రీ వి. లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. రాఘవరెడ్డి ఎన్నికైనారు. వీరిద్దరూ ఫ్రంట్ కమ్యూనిస్టులుకలిసి బలపరచిన అభ్యర్థులే.

సెప్టెంబరు 28న జరిగిన కో ఆప్షన్ ఎన్నికలలో మొత్తం ఆరు స్థానాలకు అధికారవర్గం అభ్యర్థులే ఎన్నికైనారు. కాని ఈ రోజు ఎన్నికల్లో మొత్తంనిర్ణయం తారుమారుఅయింది కో ఆప్షన్ మెంబర్లతోసహా మొత్తం 29 మందిగల సమితి యిప్పటి ఎన్నికల్లో 27 మంది మాత్రం పాల్గొన్నారు. ఇద్దరు మెంబర్లను ఫ్రంటువారు దాచిపెట్టినారు.

ఋణాలకై 13 పంచాయితీల విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 10

పట్టణ కంపోస్టు పథకం క్రింద తలొక రు. 2,000 ఋణం కావాలని 13 పంచాయితీలు కోరినవి.

అవి: రొడ్డం, పామర్రు, కోయి, కుంట్ల, కావర్ల, వెంకటరెడ్డిపల్లి, సత్తెనపల్లి, గొల్లపల్లి, పెదపూడి, కోడూరు నర్సీపట్నం, పర్గి, బనగానపల్లి, ర్యాలి

ఆర్మూరు మునిసిపాలిటీ రోడ్లపై మట్టి లేకుండా చేయడానికిరు.62,000 అడిగింది. లారీ కొనడానికి రు. 15,000 కోరింది.

మూడు చక్రాల లారీ, బండ్లకు రు. 12,000 కావాలని బాన్సువాడ మున్సిపాల్టీ కోరింది. పాత వంతెనల్ని వెడల్పు చేయడానికి తెనాలి మున్సిపాల్టీ రు. 70,000 కోరింది.

లేఖావళి

అవుడం ప్రజల అగచాట్లు

ఆర్యా!

అవుడం, చిత్తాపురం, బెండావెంకటపురం, మామిడిగట్టు, మొదలగు గ్రామములు చెన్నూరు తాలూకాలోనివి, (జిల్లా ఆదిలాబాద్) ఈ గ్రామములకు బస్సుస్టాండు భీమారం, రైల్వేస్టేషన్ జెల్లంపల్లి ఈ రెండు దాదాపు 12 మైళ్ళ దూరములో గలవు కావున ప్రయాణ విషయములో యిట్టిగ్రామ ప్రజలు చాలా కష్టము పడవలసి వస్తున్నది ఇట్టి గ్రామములకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసు చెన్నూరులో గలదు. మరియు బి. డి. ఓ. మరియు సమితి ప్రసిడెంటు యీ గ్రామముల గురించి తగిన శ్రద్ధ వహించుటలేదు. ఈ గ్రామములకు ప్రభుత్వము గ్రామ సేవికులను నియమించినదా? లేదా? ఒకవేళ నియమించినట్లయితేఅతనెవరో మేము యిదివరకు యెరుగము. బ్లాకు ఆఫీసునుండి రోడ్లప్రక్క గ్రామములకు మరియు ధనవంతులు, పలుకుబడి వ్యక్తులకు తకావి రూపమున ధన సహాయము లభించుచున్నది, కాని యీ గ్రామముల బీద ప్రజలకు బ్లాకు నుండి యెట్టి సహాయము లభించుటలేదు. దైవవశాత్తు యెవరో ఒక రైతు బాధినచో అందులో నాల్గవవంతు లంచము రూపములో గైకొనుచున్నారు.

ఇన్ని గ్రామములకు అవుడం మధ్య గలదు. ఈ గ్రామములో ఒక ప్రాథమిక పాఠశాలగలదు. పాఠశాల యొక్క బోధనా విధానము హీనస్థితియందున్నది. పైయధికారులు యీ విషయములో ఏవిధమైన చర్య తీసుకొనుటలేదు. ఆవుడం, మరియు చుట్టు ప్రక్కగ్రామముల యందు చాలాచెరువులున్నవి. అవి మంచి స్థితిలో లేవు. అధిక వర్షముల వలన యీ చెరువుల కట్టలు తెగిపోయినవి. ఎన్ని దరఖాస్తులు పంపినగాని యీ విషయములో ప్రభుత్వమువారు వాటిని బుట్టదాఖలు చేయుచున్నారు. ఈ గ్రామములలో వరి ముఖ్యమైన పంట; అవసరమైన మోటబావులు లేవు.

ఈ గ్రామములపై ప్రభుత్వమువారు యికనైనా దృష్టి మరల్చి మీమారం నుండి యీ గ్రామములనుండి జెల్లంపల్లివరకు ఒక రోడ్డును నిర్మించి మరియు కరెంటుసహాయముచేసిన ప్రజలకు తగు సౌకర్యముగా నుండగలదు.

ఇట్లు

చెన్నూరు తాలూకా ప్రజలు

సింగరేణి కార్మికులు

అక్టోబరు 15 న జీతం సమ్మె

కొత్తగూడెం, అక్టో 10

సింగరేణి కాలరీలవర్కర్ల యూనియన్ కార్యవర్గ సమావేశం గత వారంలో జరిగి అక్టోబరు 15 న వేతనాలు తీసుకోకుండా జీతం సమ్మె జరుపాలని నిశ్చయించింది.

రిటర్న్ రైత్యే ఖర్చును గత ఐదు సంవత్సరాలనుండి అమల్లో ఉన్నప్పటికీ ఆగస్టు 6 నుండి తొలగించి వేయడాన్ని గురించి సమావేశం చర్చించి దీనివల్ల వేలాది వర్కర్లకు నష్టం వాటిల్లుతూ ఇబ్బందులు కలుగుతున్నాయని అభిప్రాయం వెల్లడించబడింది. గ్యాట్యుటీని కరవుభృతి కలుపకుండా కేవలం వేతనంమీదనే లెక్కగట్టడం పట్లకూడా నిరసన వెల్లడించబడింది.

ఈ సమస్యలపట్ల మేనేజిమెంటు దృక్పథం ఎమీ సుముఖంగా లేనందున 15 వ తేదీన జీతం సమ్మె జరపాలని నిర్ణయించ బడింది.

ఐక్ నిరాయుధీకరణ ప్రతిపాదనలు

సమర్థంగా లేవని ప్రధాని నెహ్రూ అభిప్రాయం

న్యూయార్క్, అక్టో 10

ఆయుధోత్పత్తి పోటీని అంతం చేయడానికి ఐసెన్‌హోవర్ నిరాయుధీకరణ ప్రతిపాదనలు తగినంతగా తోడ్పడజాలవని భారత ప్రధాని నెహ్రూ ఇక్కడ అన్నారు.

ఐసెన్ హోవర్ ప్రతిపాదించిన విమానాలద్వారా ఆకాశ పరిశీలన కార్యక్రమం అంత ఆదర్శయుతమైనది కాదని అది నిరాయుధీకరణకు తోడ్పడకుండా కేవలం పరిస్థితుల కనిపెట్టి జాగ్రత్తగా వ్యవహరించేందుకు మాత్రమే తోడ్పడుతుందని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో నెహ్రూ సూచించారు. ఆయుధోత్పత్తి పోటీ ప్రస్తుతంవలెనే కొనసాగుతుందని అది తప్పుత్రోవన ఉపయోగపడకుండా చూడాలనేదే ఐసెన్ హోవర్ ప్రతిపాదనలోని లక్ష్యమై ఉన్నదని శ్రీ నెహ్రూ అభిప్రాయపడినారు.

నదీజలాల సమస్యపై రాష్ట్రప్రభుత్వ విధానం

ప్రజాపార్టీ అధ్యక్షుడు

శ్రీ విశ్వనాథం సమర్థన

విజయవాడ, అక్టో 10

ప్రజాపార్టీ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం నొక్కప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు.

"కృష్ణా,గోదావరిజలాల తగాదా అంటువ్యాధిలా పరిణమిస్తోంది. దీనిని మద్రాసు రాష్ట్రం ప్రారంభించింది. ఇప్పుడు మైసూరురాష్ట్రం నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు అవసరమైనంత నీటిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ వాడాలని అంటోంది.. తర్వాత నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రమాణాన్ని తగ్గించుమనవచ్చు 1951 లోనేవివిధరాష్ట్రాల నదీమండలాన్నిబట్టి ఏరాష్ట్రం ఎంత నీటిని ఉపయోగించుకోవాలో ఒప్పందంకుదిరింది. రాజకీయసరిహద్దుల మార్పువల్ల ఆప్రాంతాల నీటిఅవసరం తగ్గదు.ఆప్రాంతాలనీటిఅవసరాన్నిమార్పడానికి అంగీకారం కుదిరితే ఆయా రాష్ట్రాలకుకేటాయించిననీటిని మరలెక్కగట్టవలసివుంటుంది. దీనిని సాంకేతిక నిపుణులకు వదలాలి. అంతేకాని క్రొత్తకమిటీని ఏర్పరచి వివరాలుసేకరించి క్రొత్తగా వాటాలు విడదీయడానికి రాజకీయ ఆందోళన దేనికి? మైసూరు రాష్ట్రంలోని పదవులకోసం జరిగేపోటీనుండి ప్రజలదృష్టి తప్పించడానికా? ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గపు కలతల కారణంగా ఆ విషయాన్ని ఎవరూ పట్టించుకోరనీ, ఈ అవకాశములో తన వ్యవహారం చక్కబెట్టుకోవచ్చనీ మైసూరు భావిస్తోంది. రాజకీయ వ్యవహారాలసంగతి అటుంచి, ఏ ప్రాంతంలో తక్కువఖర్చుతో ఎక్కువ పంట పండుతుందో అక్కడే నీటిని ఎక్కువగా వాడాలి. ఈ విషయాన్ని గుర్తుంచుకొనకపోతే మనకుమనం అపకారం చేసుకోనడమేకాక మనభారతదేశంకు అపకారం చేసినవాళ్ళమవుతాము. మన ఆహారపరిస్థితి బాగాలేదు. 40 కోట్ల భారతీయుల ఆహార సమస్యతో రాజకీయ వేళాకోళం తగదు." (స్వ.వి.)

బొంబాయికి శ్రీమురార్జీ దేశాయ్‌రాక

రేపు ఢిల్లీకి ప్రయాణం

బొంబాయి, అక్టో 10

మూడు వారాలపాటు విదేశాలలో పర్యటించిన తర్వాత కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీదేశాయి నేటి ఉదయం లండన్ నుండి బొంబాయికి వచ్చారు. విమానాశ్రయంలో వీరికి కేంద్ర ఆర్థిక ఉప మంత్రిణి శ్రీమతి తారకేశ్వరిసిన్హా స్వాగతం చెప్పారు. శ్రీ దేశాయి రేపు ఢిల్లీకిపోతున్నారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ మూడవప్రణాళికకు విదేశాలనుండి ఆర్థిక సహాయం బాగా లభించగలదని ఇప్పుడు పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఐతేమనకు ఎంతసహాయంలభించేది మార్చినెలలోగాని తేలదని అన్నారు. ఎయిడెటు ఇండియా క్లబ్ మార్చిలో వాషింగ్‌టన్‌లో సమావేశం కాగలదు. అప్పుడు భారత మూడవప్రణాళికకు ఇవ్వనున్న విదేశీ సహాయం ఎంతో తేలగలదు. లండనులో జరిగిన కామన్‌వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో శ్రీ మొరార్జీ దేశాయి పాల్గొన్నారు. వాషింగ్టనులో జరిగిన ప్రపంచ బ్యాంకు డైరెక్టర్లబోర్డు అంతర్జాతీయ ద్రవ్య నిధి సమావేశాలందు గూడా వీరు పాల్గొన్నారు.

భారతదేశానికి 400 డ్రిల్లింగు మేకులు

లవోవ్, అక్టోబరు 10

ఉక్రెయిన్‌లోనిద్రోగోబిచ్ యంత్ర నిర్మాణ కర్మాగారం భారతదేశముకోసమై 400 డ్రిల్లింగు మేకులను (బిట్స్)గడుపుకు ముందుగా తయారు చేసింది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సోవియట్ దేశములో వున్నప్పుడు వీటిని కోరడమైంది. భారతదేశంలో నూనె సంశోధనకు ఇవి చాల ఉపయోగపడతాయి. (టాస్).

భారతదేశములో ప్రఖ్యాతిగాంచిన

సిర్ సిల్క్ దుస్తులను

దీపావళికి ధరించండి!

ప్రత్యేక తగ్గింపు 6¼%

ఏజంట్లు :-

రుంగ్ట అండ్ కంపెని

సాలార్‌జంగ్ మ్యూజియం ఎదుట, పత్తర్‌గట్టి, హైద్రాబాద్. (ఫోన్: 5560)

సుల్తాన్‌బజార్, క్లాత్ లవర్ ఎదుట హైద్రాబాద్ (ఫోన్: 4825)

అందమునకు, మన్నికకు రుంగ్ట దుస్తుల ధరించండి!

(A. A) ప్రత్యేక తగ్గింపు 10%

రేవ సంయుక్త వారము

అశ్వరాజ్ వారి దీపావళి

(నరకాసుర వధ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి

సాగర్ హైద్రాబాదు — చిత్రా సికింద్రాబాదు

నేడు 2 ఆటలు: మరియు 6-00, 9-30 గం॥

మరియు లక్ష్మి- వరంగల్

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) —పూర్ణా విడుదల

నేటి రాత్రి — నేటి రాత్రి

సిటాడల్స్

ముగ్గురు వీరులు

(తెలుగు)

దర్శకత్వం: జోషిఫ్ తిలత్ (జూనియర్)

సంగీతం: టి. ఆర్. పాప

అలంకార్- సికింద్రాబాదు

(Nima) ఆటలు: 6-0 మరియు 9-30

14 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్ వారి: అభిమానమ్

తా: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, చలమ్, సావిత్రి, కన్నాంబ, కృష్ణకుమారి.

2 రోజులు మాత్రమే! కమల్- హైద్రాబాదు.

నేడే చూడండి: శ్రీసాయ్ టాకీస్- బొల్లారం

ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు భారత్- కరీంనగర్.

(Nima) —రాజశ్రీ విడుదల.

ఇంపైన 9 వ సంయుక్త వారము

జోహార్ ఫిల్మ్సు

బేవఖూఫ్

తా: కిషోర్‌కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ.ఎస్. జోహార్,

దిల్‌షాద్ హైద్రాబాద్. — లిబర్టి హైద్రాబాద్. — మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 6-15 మరియు 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

దిగ్విజయమైన 4 వ సంయుక్త వారము

పి. వి. వి. యస్. యం. వారి

భట్టి విక్రమార్క (తెలుగు)

తా॥ యస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచలకుమారి, రీటా,

దీపక్ మహల్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అజంతా సికింద్రాబాదు. ఆటలు: 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్ — శ్రీ ప్రభాత్ నిజామాబాద్.

ఉన్నత తరగతులకు ఎడ్వాన్సు బుకింగ్ గలదు.

(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

ఏ భారతీయ భాషలోనైనా

మీరు టెలిగ్రాం పంపవచ్చు

అయితే సందేశం మాత్రం దేవనాగరి లిపిలో వ్రాయండి

అభినందన సందేశాలు (హిందీలో కూడా నిర్ణీత సందేశాలున్నాయి), డీలక్స్ టెలిగ్రాములు, ప్రెస్ టెలిగ్రాములు, ప్రాణ ప్రమాద పరిస్థితులలో పంపే అర్జంటు టెలిగ్రాములు; ఫోటోగ్రాములు, టెలిగ్రాఫ్ చిరునామాల నమోదు మొదలైన ఇంగ్లీషు భాషా టెలిగ్రాములకు గల సౌకర్యాలన్నీ ఇప్పుడు దేవనాగరి లిపిలో కూడా లభ్యమవుతున్నాయి. దేశంలో సుమారు 1500 టెలిగ్రాఫ్ ఆఫీసులలో ఈ సౌకర్యం వినియోగించుకోవచ్చు.

భారతీయ భాషలలో టెలిగ్రాములు పంపే సౌకర్యం వినియోగించుకోండి

మీ సౌకర్యంకోసం మాతో సహకరించండి

తంతి-తపాలా శాఖ

సెంట్రల్ రైల్వే

నోటీసు

1960 సం॥ అక్టోబరు 10 వ తేదీ నుండి 581 డౌన్/ 582 అప్ అకోల- పూర్ణ ప్యాసెంజెర్, 584 డౌన్/583 అప్ పూర్ణ- జేసిన్ మిక్స్‌డ్, మరియు 2 ఎ బి డౌన్/ 1 ఎ బి అప్ జేసిన్-అకోల షటిల్ పైలెయిన్స్ పూర్ణ- అకోల స్టేషనుల మధ్య క్రొత్త వేళల ప్రకారము నడుచును. ఈ క్రొత్త వేళలు ఆయా స్టేషనులలో ప్రకటింపబడినవి.

వేలం ప్రకటన

అల్వాబాద పూల్ బాగ్ మున్సిపల్ పార్క్ యెదురుగా 1225 చదరపు గజముల కొత్త కంపౌండులోగల ఒక ఇల్లు నల్లబాంబ్ గలది, ప్రజా కోఆపరేటివ్ సిమెంట్ వర్క్సువారి కజ్జానుండి అక్టోబర్ 16 వ తేది ఆదివారము పూర్తి వేలం వేయబడును.

గఫూర్ & సన్స్,

ఆక్షనర్స్, ఛత్తాబజారు.

(B. A. P.)

11 వ సంయుక్త వారం

గురుదత్ సమర్పించు

చౌధ్వీంకా చాంద్

ప్రభాత్ హైదరాబాద్.

ఆటలు: 6-30, 9-30. గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

(Trupix)

8 వ సంయుక్త వారము

హైదరాబాద్ మూవీస్ సమర్పించు

జల్సా రాయుడు

(తెలుగు)

(సారథి స్టూడియోలో తీయబడిన చిత్రము)

జమ్‌ఖుద్ - హైదరాబాదు

రాజేశ్వర్ - సికింద్రాబాదు

ఆటలు: 6-30 మరియు 9-30

—వాణి ఫిల్మ్స్ విడుదల.

(Trupix)

14-10-60

మ॥ 2-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల

మహేశ్వరి ప్రొడక్షన్స్

* రమా సుందరి *

తా॥ కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు, రామకృష్ణ మొ॥

దర్శకుడు: హెచ్.కృష్ణమూర్తి. నిర్మాత: భావనారాయణ.

జమ్‌ఖుద్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

శ్రీ ఫిల్మ్స్

ఈవారపు వాసవారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ పర్చూజ్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, అక్టోబర్ 8

(క్వింటల్ ధరలు)

	రు.	న.పై.	రు.	న.పై.
నానకరాంలు	57	25	63	55
గర్కలు	55	25	57	20
పాలకుంలు	59	00	61	05
24 నంబర్లు	64	25	66	20
బంగారుతీగెలు	61	50	65	50
గుజ్జులు	61	50	63	50
గొట్టెబియ్యం	60	50	61	00
కుసుమబియ్యం	55	50	57	25
పొడుగు బియ్యం	57	25	59	50
సెనగలు				
సాంబర్లు పాత	65	25	73	27
కొత్త సాంబర్లు	39	25	43	50
మూకలు	54	25	63	00
బన్సీగోధుమలు	57	00	59	75
కుస్మలు				
పెందులు పెద్దవి కొ॥				
పెందులు చిన్నవి కొ॥				
మినుములు				
నవగలు				
జెల్లం	41	00	42	75
పెసళ్ళుకొ॥				
తెల్లజొన్నలు	46	50	47	75
పచ్చజొన్నలు	38	50	41	00
మిరపకాయలు	180	00	225	00
పసుపు	108	00	116	00
ఉల్లిగడ్డ కొ॥	16	00	22	00
చింతపండు కొ॥	80	00	90	00
నల్లవరలవలు	39	50	41	00
తెల్లనువ్వులు	106	00	114	00
సద్దలు				
పెద్ద కందిపప్పు	67	00	70	50
చిన్న కందిపప్పు	58	00	60	75
సెనగపప్పు	53	50	55	50
పెసరపప్పు	60	00	61	00
మినుప పప్పు	63	25	63	25
ఆముదాలు	65	25	66	25
లంకపిండి	43	00	43	76
ఇలాతికాయ చి॥				
యెఱ్ఱనువ్వులు	96	50	98	50
యెఱ్ఱజొన్నలు				
అల్లం	53	50	62	50
యెల్లిగడ్డ	40	00	53	50
వెల్కునూనె	214	00	53	50
ఆలుగడ్డ	39	50	41	00
ధనియాలు	120	75		

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము గిట్టనివరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, అక్టోబర్ 10		
ప్రారంభము	31.	30
ముగింపు	31.	34

రాకపోకలు

ఆహార, వ్యవసాయ, శార్మికశాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అక్టోబరు 11న సాయంత్రము బయలుదేరి విమానంలో బెంగుళూరు వెడతారు. అక్కడనుండి పుంగనూరు (చిత్తూరు జిల్లా), పలమనేరు, మదనపల్లి, వాయల్పాడు, రాయచోటి (కడపజిల్లా) చిత్తూరు, పుత్తూరు, తిరుపతి, కాళహస్తి, పర్యటించి అక్టోబరు 15వతేదీ ఉదయం తిరిగి హైద్రాబాదు చేరుకుంటారు.

ధర్మాదాయాలు, సహకార శాఖా మంత్రి శ్రీ కట్లూరి చంద్రమౌళి, అక్టోబరు 16వతేదీ ఉదయం బయలుదేరి నిర్మల్ వెడతారు. అచ్చటనుంచి బాసర్, ఆదిలాబాదు, జైనద్‌లకువెళ్లి అక్టోబరు 18వతేదీ మధ్యాహ్నం హైద్రాబాదుకు తిరిగివస్తారు.

టోక్యోలోని హరాజెంగి దేవాలయం ప్రధాన అర్చకుడు రివరెండ్ రిరి సకాయమా ఆయన పుత్రుడు మిస్టర్ ఫ్యుజి సకాయమా వచ్చేనెలలో హైద్రాబాదుకు వస్తున్నారు. వారు బారంగాబాదునుంచి 1960నవంబర్ 6వతేదీ ఉదయం 11-15 గంటలకు విమానంలో హైద్రాబాదుకు వస్తారు. నగరంలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు. నవంబరు 7వ తేదీ ఉదయం 7 గంటలకు బయలుదేరి నాగార్జునసాగర్. నాగార్జునకొండలకి వెడతారు.

ఆమె మర్నాడు నగరానికి తిరిగివచ్చి 9వ తేదీన విమానంలో మద్రాసు వెడతారు.

రాష్ట్రారోగ్య శాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు 10వ తేదీన ఢిల్లీనుండి నగరానికి తిరిగి వచ్చారు.

—...

లోహాలు హరించకుండా చర్యలు

న్యూఢిల్లీ, అక్టో 10

లోహాలు హరించిపోకుండా తీసుకునే నివారణ చర్యలను గురించి కర్నూలుకుడిలోని కేంద్ర విద్యుత్ రసాయనిక పరిశోధనాకేంద్రంలో 1960 నవంబరు మొదటివారంనుంచీ 5 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయి. అక్కడ ప్రయోగకృషిసౌకర్యాలు స్వల్పంగా వున్నందున పరిశ్రమ, ప్రభుత్వశాఖల నుంచి పదిమంది అభ్యర్థులను మించకుండా చేర్చుకుంటారు. భారతదేశంలో పైనివారణ చర్యలకు వర్తమాన సంవత్సరంలో రు. 150 కోట్లు ఖర్చు కాగల పని అంచనా.

సిద్దిపేటలో కవి సమ్మేళనము

సిద్దిపేట, అక్టో10

సిద్దిపేట సెక్టరు ఉపాధ్యాయసంఘం మహానభల సందర్భంగా 25 సెప్టెంబర్ రాత్రి శ్రీ దాశరథి అధ్యక్షతన కవిసమ్మేళనము జరుపబడినది.

శ్రీదాశరథి తమ అధ్యక్షోపన్యాసములో కవితాలక్షణములను వివరిస్తూ ఇలాఅన్నారు: "అజ్ఞాన అంధకారములో మునిగియున్న ఈతరుణములో వెలుగును ప్రసరింప జేసి మానవుల హృదయాలను ప్రేమ, శాంతి భావాలతో నింపినవాడే సమాజానికి కళ్యాణము చేకూరుతుంది. శాంతిప్రేమ ఈ భావాలతో మానవుడుదేవతగామారుతాడు. ప్రేమరహితుడు, రాక్షసుడు, రాక్షసత్వమునుపోగొట్టి శాంతిప్రేమల వెలుగును ప్రసరింప జేయువాడు కవి, వ్యాస, వాల్మీకి, కాళిదాసులు ఉత్తమ మానవులు, ఉత్తమ మానవులు ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించి అమరులైనారు. వారుపలికిన పలుకులు అమరమైనవి. అమృతశక్తిగలవి. వారి రచనలలో మానసికాభివృద్ధిని పొందాలి. మానసికారోగ్యమును కలుగజేయునదే కవిత.

శ్రీ వేముగంటి" నరసింహాచార్యులు కవిసమ్మేళనమును ప్రారంభిస్తూ గొప్పగొప్ప కవులందరు ఉపాధ్యాయులే అన్నారు.

శ్రీయుతులు పరాశరము గోపాలకృష్ణమూర్తి, రామకృష్ణకవి, బల్మూరి కమలా మనోహరరావు, ముకురాల రామరెడ్డి, కృష్ణమాచార్యులు, రాజేశ్వర శర్మ, పజులుల్ రహమాన్, ఈశ్వరచరణ్, గోపాలకృష్ణ, ఆంజనేయశర్మ కవితాగానము చేసిరి.

శ్రీ యస్.వెంకటేశ్వరరెడ్డి కృతజ్ఞతలతో సభ ముగిసినది.

ఆరాత్రి ప్రముఖ ఆంధ్ర కళాకారుడు శ్రీగోపాలరాజు భట్టు బృందముచే భరత నాట్యము, కథక్, జానపదనృత్యముల ప్రదర్శనము గావింపబడినది.

—

ఆత్మహత్య

వరంగల్లు, అక్టో 10

స్థానిక హోటల్ యజమాని బనమల్లయ్య అనేవాడు పోవుచున్న రైలు బండిక్రింద తలదూర్చి ఆత్మహత్యచేసుకొన్నాడు. ఈ ఆత్మహత్యకు గల కారణములు: మల్లయ్య స్థానికముగా కొంత మందికి బాకీలు ఉండటంవలన అట్టిబాకీలను తాను చెల్లించలేక ఆత్మహత్యచేసుకొన్నట్లుదృవపరచబడింది. పోలీసులు శవపరీక్ష జరిపి అత్మహత్యయని ధృవపరచినఅనంతరం శవమును బంధువులకు అప్పగించారు.

నగర వార్తలు

కొత్తగా 10 మంది అడ్వొకేట్లు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, జస్టిస్ షర్ఫుద్దీన్ అహ్మద్‌ల సమక్షములో పదిమంది కొత్తగా అడ్వొకేట్లుగా చేరారు. వారు: శ్రీయుతులు కె. సత్యనారాయణ, పి. వి. కె. ఖీమేశ్వరరావు, వి. ఆర్. వి. సత్యనారాయణమూర్తి, పి. సత్యనారాయణమూర్తి, ఎ. లక్ష్మీనారాయణ, ఎ. వి. రాధాకృష్ణ, వి.రామారావు, జెనట రాజన్, ఎం రాందేవ్, టి. వి.శివాంజనేయులు.

తిలక్‌నగర్ (అంబరుపేట బాగ్)

బస్తీ కమిటీ యెన్నికలు

శ్రీ పి. బాలరామ్ (మునిసిపల్ కౌన్సిలరు), అధ్యక్షతన తిలక్‌నగరు బస్తీ కమిటీ యెన్నికలు జరిగి క్రింది వారు ఎన్నికయ్యారు.

కె. దానయ్య (అధ్యక్షులు), డి. రాజనరసయ్య (ఉపాధ్యక్షులు), వి. విశ్వనాథము (కార్యదర్శి), డి. నాగయ్య (సహాయ కార్యదర్శి), టి. లచ్చయ్య (కోశాధిపతి). మరి 8 మంది కార్యవర్గ సభ్యులు.

జిల్లాల సిటీ గంగపుత్ర సంఘము

జిల్లాల సిటీ గంగపుత్ర సంఘ ద్వితీయ వార్షికోత్సవం లేబర్ వెల్ ఫేర్ సెంటర్ (జవహర్ నగర్ చిక్కడపల్లి)లో శ్రీ సి.హెచ్. రాంచందర్ అధ్యక్షతలో జరుపబడినది. ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకోబడినది:

సి హెచ్. రాంచందర్ (అధ్యక్షులు), ఎ.గోపయ్య (ఉపాధ్యక్షులు) ఆర్. కనకయ్య (కార్యదర్శి), ఎ. కొమురయ్య (సహాయ కార్యదర్శి), యస్. వి. కట్కూరి (కోశాధిపతి).

—

మున్సిపాల్టీ యెన్నికల వాయిదా: ప్రజలఅలజడి

మహబూబునగరం, అక్టో 10

మున్సిపాల్టీ యెన్నికలు గతమూడు మాసముల క్రిందట జరుగవలసినవి జరుగక వాయిదాపడి ప్రస్తుతంకూడా తిరిగి వాయిదా పడినందు వల్ల మహబూబు నగర పట్టణ ప్రజలలో అలజడి బయలుదేరి విచిత్రమయిన వాతావరణముఏర్పడినది. ఈ వాతావరణం దృష్ట్యా మున్సిపాల్టీ యెన్నికలగూర్చి జిల్లా కాంగ్రెస్ నాయకుల గూర్చి ప్రస్తుత మున్సిపాల్టీ సభ్యుల గూర్చి వ్యాఖ్యానములుబయలుదేరినవి స్థానిక మున్సిపాలిటీలో గల ఒక సభ్యుడు ఈ వాయిదా ప్రయత్నానికయిదాదాపు అయిదువందల రూపాయిలు ఖర్చు చేసినాడని కొందరు అనుచున్నారు. మరికొందరు సభ్యులు తమకు పరాజయముతప్పదని యెన్నికలవాయిదా పడుటకై అనేక పద్ధతులను అనుసరించినారట. కాంగ్రెసుకు వ్యతిరేకముగా యెన్నికలలో పోటీపడుటకై ఏర్పడిన పౌరసభ్యులు వారుదాదాపుమూడువందలరూపాయిలఖర్చు చేసినారు. పరిస్థితి ప్రస్తుతముఅయోమయముగానున్నది.

బాజేపల్లి ఖాదీ భాండారము మార్పు

మహబూబునగరం జిల్లా సర్వోదయ సేవకులయిన శ్రీ సురభి శేషశర్మ ప్రోత్సాహముతో గత సంవత్సరము హైద్రాబాద ఖాదీ సమితివారు బాజేపల్లిలో ఒక ఖాదీభాండారమును ప్రారంభించిరి. కొన్నిమాసములనుండి భాండారము నిర్వహణలో అవక తవకలు ఏర్పడుట వల్ల గాంధీ జయంతి సందర్భమున మహబూబునగరము ఖాదీ ట్రస్టువారికి యిది అప్పగించబడినది. ఈ కార్యక్రమము ట్రస్టుఅధ్యక్షులు శ్రీ పి. హనుమంతరావు అధ్వర్యమున జరిగినది. ఈ సందర్భమున భాండారములో ఒక సమావేశము గావింపబడినది. ఈ సమావేశములో డి. సి. సి అధ్యక్షులు శ్రీ కె. శిద్ధిలింగప్ప జిల్లా జర్నలిస్టు సంఘాధ్యక్షులగు శ్రీ బి. యస్. రావు తదితరప్రముఖులు పాల్గొన్నారు. హైద్రాబాద్ ఖాదీసమితిప్రతినిధి మధుకర్ జీ ప్రసంగిస్తూ కొన్ని అనివార్య కారణముల వల్ల ఈ ఖాదీ భాండారమును మహబూబునగరం ఖాదీ ట్రస్టు వారికి అప్పగించుచున్నామని తెలిపిరి. తరువాత అధ్యక్షులు ప్రసంగిస్తూ ఖాదీ ట్రస్టు ఇదివరలో నిర్వహించుచున్న కార్యక్రమాలకు ఈభాండారముఅనుబంధముగా ఉంచబడి ఈప్రాంతంలోని అంబర్ శిక్షణాలయానికి అనుకూలముగా నుండగలదని తెలిపిరి.

—— (మా. వి)

తాండూర్ సహకార సిమెంటు ఫ్యాక్టరీ

హైద్రాబాద్, అక్టోబర్ 10

తాండూరు సహకార సిమెంటు ఫ్యాక్టరీ డైరెక్టర్లబోర్డుఅధ్యక్షుడుగా శ్రీఎస్. చెన్నారెడ్డి (ఎం పి), ఉపాధ్యక్షుడుగా శ్రీపి.సిద్దప్పలను సహకార సంఘాల రిజిస్ట్రార్ నామినేట్ చేశారు. బోర్డు సభ్యులువీరు: శ్రీనివాస రెడ్డి, వి మాణిక్యరావు,రత్నపాల్ పాపర్వతంప కోర్వార్, రాజా కె.రామచంద్రరాజు, భీమసేనరావు, ఈబోర్డు 3 సంవత్సరాలు ఉంటుంది.

పబ్లిక్ రంగంలో ఉద్యోగావకాశాలు

1959 చివరి పాదంలో పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టో 10

ఎంప్లాయ్మెంటు ఎక్స్ఛేంజీలు సేకరించిన సమాచారం ప్రకారం, 1959 డిసెంబరులో అంతమైన వారంలో ప్రభుత్వరంగంలో ఉద్యోగావకాశాలు 1.4 శాతం పెరిగాయి. అంతకు ముందు వారంలో యీ ఉద్యోగావకాశాల పెరుగుదల 1 శాతం మాత్రమే ఉంది. ఈ లెక్కలలో రైల్వేలలోని ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు చేరలేదు. మూడేసి నెలల కొకసారి ప్రభుత్వరంగంలో ఉద్యోగావకాశాలకుసంబంధించిననమాచారాన్ని సేకరించడానికి ఒకకార్యక్రమం రూపొందించబడింది. పైపరిశీలన ఈ కార్యక్రమములోఒకభాగం.

28,988 సంస్థలనుండి అందిన నివేదికలనుబట్టి, 1959 సెప్టెంబరు మాసాంతం నాటికి ప్రభుత్వరంగంలో ఉద్యోగావకాశాలు 50,09,762 ఉండగా, 1959 డిసెంబరు మాసాంతం నాటికి అవి 50,77,504 కి పెరిగాయి. అంటే ఉద్యోగుల సంఖ్య67,742కు పెరిగింది

కాగా కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగుల సంఖ్య 12,972, ప్రభుత్వ ప్రమేయంగల సంస్థలలో ఉద్యోగుల సంఖ్య 25,579, స్థానిక సంస్థలలో ఉద్యోగుల సంఖ్య 34,878 కి పెరిగింది.

విద్య, వైద్యం, ఆరోగ్యం,న్యాయ, సమాజాభివృద్ధి శాఖలలో సిబ్బంది సంఖ్య 2,982 కి పెరిగింది. ఇందులో విద్యా వైజ్ఞానిక శాఖలలో పెరిగిన ఉద్యోగుల సంఖ్య 928. మొత్తం వస్తూత్పాదక పరిశ్రమలలో ఉద్యోగుల సంఖ్య 2808 కి పెరిగింది. కాగా ఇందులో విద్యుత్ యంత్రాలు, పరికరాలు తయారు చేసే పరిశ్రమలలో పనిచేస్తున్నవారి సంఖ్య 1,150రసాయనాలు, రసాయనపదార్థాలు తయారు చేస్తున్న పరిశ్రమలలో పడిచేసేవారి సంఖ్య 890 పెరిగింది. ముని పెట్రోలియంను, ఇంధన వాయువును తవ్వి వెలికితీసే కార్యక్రమంలో పాల్గొనే సంస్థలలో ఉద్యోగులసంఖ్య 848 కి పెరిగింది. కేంద్రప్రభుత్వం అధ్వర్యాన జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొంటున్న ఉద్యోగుల సంఖ్య 741 కి పెరిగింది.

—

లంచం పట్టినందుకు గుమాస్తాకు శిక్ష

హైద్రాబాద్, అక్టో 10

దక్షిణ రైల్వే ఇలాకా నూజివీడులో పర్మనెంటువే ఇన్‌స్పెక్టర్ క్రింద ఇదివరలో గుమాస్తాగా పనిచేసిన శ్రీ వి. శ్రీనివాసన్‌ను శిక్షాస్మృతిలో 161 సెక్షన్ క్రింద నేరస్థుడుగా నిర్ణయించి 6 నెలల కఠినశిక్ష రు. 50 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో 15 రోజుల కఠినశిక్ష వేయడం జరిగింది. పర్మనెంటు గాంగ్మన్‌గా ఉద్యోగంలో నికరపరచడం కోసం, శ్రీ పాటిబండ్ల విలియం కాలేనుంచి ప్రతిఫలంగా రు. 60ల లంచం అడిగి పుచ్చుకున్నందుకుగాను ఆయనకు ఈ శిక్ష పడింది.

భారత ప్రభుత్వ దేశీయాంగ మంత్రిత్వశాఖలోని ప్రత్యేక పోలీసు సంస్థ తాలూకు హైద్రాబాద్‌శాఖ వారు యీ కేసును దర్యాప్తుచేశారు

.....

అధికవర్షంవల్ల పరిపంట నష్టం

కార్‌వార్, అక్టో 10

ఇచట నిరవధికంగా వర్షం పడుటవల్ల పొలాలలో పరికుప్పలు కొట్టుటకు వీలులేకుండా వున్నది. ఆ దేశమింకా మేఘావృతంగానేవున్నందున పరిపంట ఇచట దెబ్బతినగలదనిప్రజలు భయాందోళనలు చెందుతున్నారు

ఈయేడుఇంతవరకుయిచట 120.6 అంగుళాలవర్షం పడినది. గత సంవత్సరం ఇదే కాలంలో కురిసిన వానతో పోల్చిన ఈయేడు ఇంకా 20 అంగుళాలు తక్కువే కురిసినది.

—

గణపురం బ్లాకు ఎన్నికలు

వరంగల్లు, అక్టో 10

నూతనముగా ఏర్పాటు చేయబడిన గణపురం (బ్లాక్) విస్తరణ పంచాయితి సమితి ఎన్నికలు జరిగి శ్రీయుతులు: ఎస్. రామాచారి (యూనిటీ ఫ్రంట్) పి రాఘవరావు (కమ్యూనిష్టు)ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ వారు కమ్యూనిస్టులతో పొత్తుకలసినట్లుతెల్పబడుతున్నది.

కాంగ్రెస్ బలం: మంత్రివర్గగ్రూప్ 7; యూనిటీ ఫ్రంట్ 28 మరియు కమ్యూనిష్టులు 4 గురు.

—

ఖిలాయ్‌లో కొత్త సున్నపు రాతిగని ప్రారంభం

ఖిలాయ్, అక్టో 10

నందినికి సమీపంలో ఉన్న ఖిలాయ్ ఉక్కు యంత్రాగారానికి చెందిన కొత్త సున్నపురాతిగనిని మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్. వి. పటాస్కర్ అక్టోబరు 7 వ తేదీన ప్రారంభిస్తారు.

నందినిసున్నపురాతిగనికిఅత్యాధునిక యంత్రాలన్నీ చేకూర్చబడ్డాయి.

భారతీయఉక్కుఇంజనీర్లతో ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఇష్టాగోష్ఠి

సమస్త దేశాలలో వ్యక్తిస్వేచ్ఛా ప్రాముఖ్యవివరణ

వాషింగ్టన్, అక్టో 10

ప్రెసిడెంటుఐసెన్‌హోవర్ ఇక్కడ ఐరోపవరకూ అమెరికాలోఉండిఉన్నత శిక్షణపూర్తిగావించిన భారతీయఉక్కు ఇంజనీర్ల బృందంలో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూప్రపంచంలోఅన్ని దేశాలలోనూ ప్రతివ్యక్తికీ స్వేచ్ఛఉన్నప్పుడే స్వయంగా ఆలోచించుకొని ప్రజలు తమకు తగిన జీవిత విధానాన్ని నిర్ణయించుకొనటానికి వీలుంటుందని చెప్పారు. వీరిలో మద్రాసుకు చెందిన శ్రీ ఎ. వి. సుందరం ఒకరు.

ఈ ఇంజనీర్ల బృందము అమెరికాలో దాదాపు 7 మాసాలు ఉండి ఇండియా ఉక్కు శిక్షణ,విద్యా కార్యక్రమము క్రింద ఉక్కు ఉత్పత్తి విషయములో ఆధునిక శిక్షణ పొందారు. ఈకార్యక్రమాన్ని అమెరికన్ అంతర్జాతీయ సహకార కార్యాలయమూ, అమెరికన్ ఉక్కు పరిశ్రమలవారూ కలిసి తలపెట్టారు.

ప్రపంచములో సమస్త ప్రజలుశాంతిని కోరుతున్నారనీ,తమ ఆత్మచెప్పిన విధముగా తమ తమ మత ధర్మానుసారముగా నడుచుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారనీ తాను భావిస్తున్నానన్నారు. అమెరికా ప్రెసిడెంట్. తాను ప్రెసిడెంట్ కావటానికి ఎంతో ముందు కాలమునుంచి కూడా అమెరికా అన్ని దేశాలు అటువంటి ధోరణిలో ఉండాలని కోరుకొంటున్నదనీ, దాని విధానము అదిఅనీ అన్నారాయన.

అమెరికన్ పరిశ్రమలను. ప్రజలను చూచినమీదట మీదేశానికి ఏదిమంచిదో మీరు నిర్ణయించుకోటంలో ఈమీ అనుభవం తోడ్పడగలదనుకుంటున్నానన్నారు శ్రీ ఐసెన్‌హోవర్. ఇక్కడి ఆర్థికపరిస్థితులన్నీమీదేశానికికూడా సరిపోవాలని లేదన్నారు. అమెరికా మొదటినుంచిఎక్కువసహజాధారాలు తక్కువజనాభా కల్గిఉన్నదన్నారు. కాగా ఈనాడు పారిశ్రామికాభివృద్ధి సాధించగోరేదేశాన్ని ఎదుర్కొనే సమస్యలు భిన్నమైనవి. అమెరికన్‌లు కోరేదల్లా మానసికంగానూ, తాత్త్వికంగానూ స్వేచ్ఛ గల్గిఉండడమని మాత్రమే అన్నారు అమెరికా ప్రెసిడెంట్. అమెరికాకు ఇతరభూభాగాలు అక్కర్లేదు. ఇతరులపై ప్రాబల్యంవల్ల వచ్చే పలుకుబడి అక్కర్లేదు అని ఆయనవక్కాణించారు.

600 మంది భారతీయ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వాలని పెట్టుకున్న లక్ష్యం 1961లో పూర్తి అవుతుందనీ అయితే ప్రభుత్వమూ, ప్రయివేటు రంగమూ ఈ కార్యక్రమం కొనసాగించగోరుతుందనుకుంటున్నాను అన్నారు.

ఆయన ఉపన్యసించిన తరువాత ఇంజనీర్లలో కొంతమందితో సంభాషించారు. చాలమందితో కరచాలనం చేశారు. వారిలో ఒకరు తన ఫొటో పట్టుకురాగా దానిమీద సంతకంచేసి ఇచ్చారు. ఈఇంజనీర్లతోపాటు భారత దౌత్య కార్యాలయంలో మినిస్టర్ బి ఎన్. ఛటర్జీ కూడా వైట్‌హౌసుకు వచ్చారు.

ఒక ఇంజనీరు శ్రీ పి. నాథ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం చాల ఉపయోగమైనదనీ, ఉక్కు పరిశ్రమలో సాంకేతిక ఉత్పత్తి అంశాలతోపాటు యాజమాన్యపు, ఆర్థిక సమస్యలను పరిశీలించటం జరిగిందనీ అన్నారు. స్వదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు దారిలో కొన్ని ఐరోపా దేశాలు చూడాలనుకొంటున్నట్టు ఆయన తెలిపారు. ప్రెసిడెంటునుకలిసి మాట్లాడే అవకాశం లభించినందుకు ఇంజనీర్లు సంతోషం వెల్లడించారు. "ఇదంతా అనుకోకుండా జరిగింది" అని మద్రాసు ఇంజనీరు సుందరం అనగా "అవును" అని పంజాబు ఇంజనీరు వర్మ అందుకొని "మేము వైట్ హౌస్‌కు వస్తామని నిన్ననే మాకు తెలిసింది. ఈ అవకాశం కలుగుతుందని కలలో కూడా అనుకో లేదు" అన్నారు.

—...

దొంగతనాలు - నేరాలు

వరంగల్లు, అక్టో 10

వరంగల్లు నగరంలో దినదినంరక్షణ చాలా తక్కువ అవుతున్నది. బస్సులలో జేబు దొంగతనాలు, వీధులలో నడి రోడ్లమీద "జువ్వా"లు విపరీతముగా పెరిగిపోయినవి. వ్యభిచార గృహాలు కూడా నగరములో మిక్కుటముగా వెలసినవి. ఈ సంవత్సరము నేరాల సంఖ్యను పరిశీలించినచో 30, హత్యలు, 200 పెద్ద నేరాలు, 300 కు పైగా చిన్న నేరాలు వరంగల్లుజిల్లాలో జరిగినవి. ఇదే విధంగా గత సంవత్సరము నేరాల సంఖ్య 12 హత్యలు, 350 చిన్న - పెద్ద నేరాలు జరిగినవి. ఈనేరాలు జరుగుటకు కారణములు రక్షణ సిబ్బంది చర్యలలో రాజకీయ తావర్గాల అవసర జోక్యమే కారణమని తెల్పబడుతూంది.

న్యూయార్కులో అక్టోబరు 5 వ తేదీన ప్రధాని క్రుశ్చేవ్‌కు విందుచేసినప్పటి మంతనాల దృశ్యం.

హైకోర్టులలో బకాయిలు

కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 10

హైకోర్టులలో బకాయిలు పూర్తి చేయడానికిగాను ప్రధాన న్యాయమూర్తుల పరిశీలనార్థం వారి ముందుంచవలసిందని కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు సూచించింది.

పిలైనంతవరకూ, సివిల్ కేసులు రెండు సంవత్సరాలకంటె ఎక్కువ కాలమూ, క్రిమినల్ కేసులు ఆరు నెలల కంటె ఎక్కువ కాలమూ అపరిష్కృతంగా వుండకూడదు. తొమ్మిది హైకోర్టులలో రెండు సంవత్సరాలకంటే ఎక్కువకాలం అపరిష్కృతంగా వున్న కేసులసంఖ్య 1958 లోకన్న 1959 లో పెరిగింది.

హైకోర్టుల పనిరోజుల కనీససంఖ్య సాలుకు 210 వుండాలని సూచించబడింది. చాలా హైకోర్టులు యీ సూచనను అమలుజరిపాయి. మిగిలిన హైకోర్టులు కూడా యీ సూచనను అమలు జరపాలని ఆశించబడుతోంది.

హైకోర్టులో ప్రతి న్యాయమూర్తి నిర్వహించినపనిని ఆరునెలలకొకసారి పరీక్షించవలసిందని ప్రధాన న్యాయమూర్తులను కోరడమైనది.

పనిగంటలు ఆఖరయిన తరువాత, రెండవ అప్పీళ్ళను పరిశీలించవలసిందని న్యాయమూర్తులను కోరడమయింది. హియరింగ్ లేకుండానే అర్థమైన కేసులను అనుమతించవచ్చును,

ఖర్చులను తగ్గించడానికీ, కేసులు త్వరగా పరిష్కారమవడానికీ వీలుగా పెద్ద కేసులలో తప్ప తక్కిన కేసులలో కోర్టు వాదాల అనువాదం, పుస్తకాల ప్రచురణ అక్కరలేకుండా చూడాలని కూడా సూచించబడింది.

—

విద్యార్థులకు వడ్డీ లేని ఋణం మంజూరి

ప్రభుత్వం చే 3 లక్షలు

హైద్రాబాదు, అక్టోబర్ 10

రాష్ట్రంలోని ఇంజనీరింగ్, వైద్య వ్యవసాయ, సాంకేతిక వైద్యకళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వడ్డీలేని ఋణం యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 3 లక్షల్ని మంజూరి చేసింది.

విద్యార్థిని దరఖాస్తుకు హైకోర్టుఅంగీకారం

ఆమెకు సీటుయివ్వాలని సెలక్షన్‌కమిటీకి ఆదేశం

హైద్రాబాద్, అక్టో 10

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కుమారి ఎ ప్రమీలాదేవి దాఖలుచేసిన రిట్‌దరఖాస్తును అంగీకరించి ఆంధ్ర ప్రాంతంలోని ఒక వైద్యకళాశాలలో ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో ఎంపిక చేయబడిన అభ్యర్థుల జాబితాలో ఆమె పేరును ప్రచురించుమని సెలక్షన్ కమిటీకి ఆదేశించినది.

నేటివిటీ పరీక్షలో సంతృప్తిని కల్గించలేదని సెలక్షన్‌కమిటీ ఆమె దరఖాస్తును త్రోసివేసింది. ఆమె వి.యు.సి. పరీక్షలో 72శాతంమార్కులతో కృతార్థురాలై ప్రీ-మెడికల్ కోర్సుకు దరఖాస్తుచేసింది. ఆమె ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యురాలని నిరూపించే నేటివిటీ సర్టిఫికెట్‌ను తన దరఖాస్తుతో జతచేసింది.

—

లఘుపరిశ్రమల పథకాల మంజూరు

రాష్ట్రప్రభుత్వాలకు అధికారం యివ్వబడినట్లు శ్రీషా

చండీఘర్, అక్టో 10

నేడిక్కడ ప్రారంభమయిన అఖిల భారత లఘుపరిశ్రమల బోర్డు 17 వ సమావేశంలో కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయిషా ప్రసంగిస్తూ లఘుపరిశ్రమలరంగంలో కొన్ని పథకాల్ని మంజూరుచేసే అధిక